RNI Regd. No. TELTEL/2023/86207

# గరుడ వార్త

తెలుగు దినపత్రిక

www.garudavarthanews.com
www.garudavarthanews.in

మేడ్చల్ మల్కాజ్గిరి సంపుటి : 2 సంచిక : 101 ఆదివారం, మే 19, 2024 పేజీలు : 4

## హైదరాబాద్ లో ఇద్దరు మయన్మార్ శరణార్థులపై దాడి

హైదరాబాద్: బాలపూర్ లో శుక్రవారం రాత్రి ఇద్దరు మయన్మార్ కాందిశీలకులపై దొంగలు దాడిచేశారు. వివరాలలోకి వెళితే... మహబూబ్ ఉర్ రహ్మాన్, ముహమ్మద్ షబ్బీర్ బార్కాస్ సమీపంలోని కొత్తపేట్ గ్రౌండ్ నుంచి ఫుట్ బాల్ ఆడి తిరిగొస్తుండగా గాంజా, మద్యం సేవించి ఉన్న దొంగలు కొందరు వారిపై కత్తులతో దాడిచేశారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ఈ కేసులో ఒకడిని పోలీసులు పట్టుకున్నారు. కేసునమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# తెలంగాణకు కావలసింది అధికార స్వరాలు కాదు... ధిక్కార స్వరాలు

: కేటీఆర్



హైదరాబాద్ : తెలంగాణకు కావలసింది అధికార స్వరాలు కాదు.. ధిక్కార స్వరాలు.. ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతుకలు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. ఖమ్మం – వరంగల్ – నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేశ్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ కేటీఆర్ ట్వీట్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి హన్మకొండ జిల్లాలోని ఒక మారుమూల గ్రామంలో సామాన్య రైతు కుటుంబంలో జన్మించారు. ప్రతిష్టాత్మక బిట్స్ పిలానిలో విద్యాభ్యాసం చేశారు. మేనేజ్‌మెంట్, ఎకనామిక్స్‌లో డ్యూయల్ మాస్టర్స్ డిగ్రీ పొందారు. అమెరికాలో ఏడేళ్ల పాటు పలు అంతర్జాతీయ కంపెనీల్లో ఉద్యోగం చేసిన రాకేష్ రెడ్డి.. ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగుపెట్టారని కేటీఆర్ తెలిపారు.

### ప్రజా సమస్యలపై ప్రశ్నించే తత్వం కలిగిన రాకేష్ రెడ్డి

అద్భుతమైన వాగ్ధాటి, పోరాట పటిమ, ప్రజా సమస్యలపై ప్రశ్నించే తత్వం కలిగిన రాకేష్ రెడ్డి.. సమకాలీన రాజకీయాంశాలపై, ఆర్థిక స్థితిగతులపై ప్రముఖ వార్తా పత్రికల్లో ఆర్టికల్స్ రాయడమే కాకుండా నవశకానికి నాంది, ప్రగతి రథ చక్రాలు, ఫిస్కల్ ఫెడరలిజం, ద డాన్ ఆఫ్ న్యూ ఎరా, తెలంగాణ ఎకానమీ లాంటి పుస్తకాలను రచించారు. సివిల్స్ కోచింగ్ తీసుకుంటున్న విద్యార్థులకు ఇండియన్ ఎకానమీ, తెలంగాణ ఎకానమీపై గెస్ట్ లెక్చర్లు కూడా ఇచ్చారు. పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే పేద విద్యార్థుల కోసం రాకేష్ రెడ్డి ఈ–క్లాసెస్ యాప్ అనే ఫ్రీ కోచింగ్ యాప్‌ను రూపొందించి ఉచితంగా అందజేశారు. హన్మకొండలో మెగా జాబ్ మేళాలు నిర్వహించారు. టీవీ చర్చల్లో చురుగ్గా పాల్గొని, విద్యార్థి, నిరుద్యోగ, ఉద్యోగుల సమస్యల, హక్కులపై బలంగా గళం విప్పారు అని కేటీఆర్ గుర్తు చేశారు.

# చిప్ప చేతపట్టుకున్న పాకిస్థాన్: ప్రధాని మోడీ

అంబాల(హర్యానా): ప్రధాని నరేంద్ర మోడీ హర్యానాలోని అంబాల లో ఎన్నికల ర్యాలీలో ప్రసంగించారు. దేశంలో బలీయమైన ప్రభుత్వం ఉంటే శత్రు దేశాలు మన దేశాన్ని ఛాలెంజ్ చేయలేవని అన్నారు. 70 ఏళ్లుగా మన దేశాన్ని శత్రు దేశం బాంబులతో చికాకు పరుస్తూ వచ్చిందన్నారు. " పాకిస్థాన్ 70 ఏళ్లగా ఇండియాను కష్టపెడుతూ వచ్చింది. కానీ నేడు 'చిప్ప చేత పట్టుకుని అడుక్కునే స్థితికి చేరింది'. అంతర్జాతీయ ద్రవ్య నిధి(ఐఎంఎఫ్) నుంచి బెయిలవుట్ ప్యాకేజీలు కోరుతోంది" అన్నారు. " దేశంలో బలీయమైన ప్రభుత్వం ఉంటే శత్రు దేశాలు వణికిపోతాయి" అని కూడా ఆయన అన్నారు. "దేశంలో లోక్ సభ ఎన్నికలకు ఇంకా కేవలం రెండు వారాల సమయమే ఉంది. జూన్ 4న ఓట్ల లెక్కింపు జరుగనున్నది. ప్రస్తుత ఎన్నికల్లో బిజెపి గెలుస్తుంది. జూన్ 4కు ఇంకా కేవలం 17 రోజులే ఉన్నాయి. కాంగ్రెస్ దాని ఇండీ అలయెన్స్ పార్టీలు పూర్తిగా దెబ్బతిన్నాయి" అన్నారు. నరనరాల్లో దేశభక్తి ఉన్న రాష్ట్రం హర్యానా అని ఆయన తన ప్రసంగంలో కీర్తించారు. హర్యానా ఏమంటుందంటే ' ఫిర్ ఏక్ బార్' అని మోడీ అనగానే... 'మోడీ సర్కార్' అంటూ ప్రజలు రెస్పాండ్ అయ్యారు. కాంగ్రెస్ చరిత్ర అంతా అవినీతిమయం, మోసాలతో కూడుకున్నదేనని మోడీ ఆరోపించారు. "కాంగ్రెస్ మొదటి కుంభకోణమే సైనిక సాయుధ బలగాలకు సంబంధించింది. అధికారంలో కొనసాగడానికి కొత్త స్కాములతో ఆ పార్టీ తన ట్రాక్ రికార్డును కొనసాగించింది. బోఫోర్స్ స్కామ్, సబ్ మెరైన్ స్కామ్, హెలికాప్టర్ స్కామ్ వంటివి జరిగాయి. భారత దేశం బలహీనంగా ఉండడానికి కాంగ్రెస్ సాయుధ బలగాలను బలహీనంగా ఉంచింది. ఆయుధాల దిగుమతుల పేరిట డబ్బు సంపాదించుకుంది. జవానులకు ఏమి కావాలో కూడా వారు లెక్కలోకి తీసుకోలేదు" అని మోడీ ఆరోపించారు.



జమ్మూ కాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించే ఆర్టికల్ 370 2019లో రద్దు చేయబడింది. ఇటీవల వెలువడిన పాత వీడియోలో కాంగ్రెస్‌కు చెందిన మణిశంకర్ అయ్యర్ మాట్లాడుతూ, "పాకిస్తాన్ వద్ద అణుబాంబు ఉన్నందున భారతదేశానికి గౌరవం ఇవ్వాలి. మనం చేయకపోతే వారికి గౌరవం ఇవ్వవద్దు, వారు భారత్‌పై అణుబాంబు ప్రయోగించాలని ఆలోచిస్తారు.. కానీ మీరు వారితో మాట్లాడాలి. నేషనల్ కాన్ఫరెన్స్ చీఫ్, జమ్మూ కాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి ఫరూక్ అబ్దుల్లా కూడా మే మొదటి వారంలో పాకిస్థాన్ కంకణాలు ధరించడం లేదని, భారత్‌పై అణు బాంబులు వేయవచ్చని అన్నారు. పాక్ ఆక్రమిత కాశ్మీర్‌ను భారత్‌లో విలీనం చేస్తామని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చేసిన వ్యాఖ్యలపై ఆయన స్పందించారు. నాయకుల ప్రకటనలు బిజెపి నుండి దాడులను ఆహ్వానించాయి, ప్రధాని మోడీతో సహా, భారతదేశం పాకిస్తాన్‌ను కంకణాలు ధరించేలా చేస్తుందని అన్నారు.

# టీఎస్ ఎప్‌సెట్ -2024 ఫలితాలు విడుదల



హైదరాబాద్ : టీఎస్ ఎప్‌సెట్ –2024 ఫలితాలు విడుదలయ్యాయి. ఈ ఫలితాలను విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆర్ లింబాద్రి కలిసి విడుదల చేశారు. అగ్రికల్చర్, ఫార్మసీ స్ట్రీమ్‌లో 89.66 శాతం ఉత్తీర్ణత సాధించగా, ఇందులో అమ్మాయిలో 90.18 శాతం, అబ్బాయిలు 88.25 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఇంజినీరింగ్ స్ట్రీమ్‌లో 74.98 శాతం ఉత్తీర్ణత సాధించగా, ఇందులో అమ్మాయిలు 75.85 శాతం, అబ్బాయిలు 74.98 శాతం ఉత్తీర్ణత సాధించారు.
అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల ప్రవేశ పరీక్షలకు 91,633 మంది విద్యార్థులు హాజరు కాగా, 82,163 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఇంజినీరింగ్ విభాగంలో 2,40,618 మంది విద్యార్థులు హాజరు కాగా, 1,80,424 మంది ఉత్తీర్ణత సాధించారు. టీఎస్ ఎప్‌సెట్ పరీక్షలు మే 7, 8వ తేదీల్లో అగ్రికల్చర్, ఫార్మసీ విభాగం వారికి, 9, 10, 11 తేదీల్లో ఇంజినీరింగ్ వారికి పరీక్షలను నిర్వహించిన సంగతి తెలిసిందే.

# బిభవ్ కుమార్ అరెస్టు



న్యూఢిల్లీ: ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఇంట్లో ఆప్ ఎంపీ స్వాతి మాలివాల్ పై దౌర్జన్యం చేసినందుకు ఢిల్లీ పోలీసులు కేజ్రీవాల్ పర్సనల్ సెక్రటరీ బిభవ్ కుమార్ ను అరెస్టు చేశారు. అతడు తనను కొట్టాడని, పొత్తికడుపులో తన్నాడని స్వాతి మాలివాల్ ఆరోపించింది. ఐపిసి సెక్షన్ కింద ఢిల్లీ పోలీసులు బిభవ్ కుమార్ పై కేసు నమోదు చేశారు. అయితే ఆమ్ ఆద్మీ పార్టీ మాత్రం బిభవ్ కుమార్ కు అండగా బలంగా నిలబడింది. బిజెపి ప్రోద్భలంతో స్వాతి మాలివాల్ కావాలనే అరవింద్ కేజ్రీవాల్ ను టార్గెట్ చేస్తోందని అంటోంది. ఓ పాత ఏసిబి కేసు లివరేజ్ తో ఎఫ్ఐఆర్ దాఖలు చేయమని బిజెపి స్వాతి మాలివాల్ ను పురిగొల్పిందని శనివారం ఢిల్లీ మంత్రి ఆతిషి అన్నారు. ఇదిలావుండగా బిభవ్ కుమార్ కూడా స్వాతి మాలివాల్ తనను కావాలని రెచ్చగొట్టిందంటూ ఫిర్యాదు దాఖలు చేశారు.

# చేప మందు పంపిణీకి బత్తిని కుటుంబం సిద్ధం

హైదరాబాద్: మృగశిర కార్తె సందర్భంగా జూన్ 8న చేప మందు పంపిణీ చేయనున్నట్లు బత్తిని కుంటుంబం ప్రకటించింది. హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో ఈ చేపమందు ఇవ్వనున్నారు. ఈ చేప మందు తీసుకుంటే శ్వాస సమస్యలు, ఉబ్బస (ఆస్తమా) వ్యాధి తగ్గుతుందని ప్రజల నమ్మకం. ఈ చేప మందు ప్రసాదానికి 170 ఏళ్ల చరిత్ర ఉంది. ఈ మందును బత్తిని వంశస్థులు ఉచితంగా అందిస్తూ వస్తున్నారు. ఈ చేప మందును మొదట్లో పాత బస్తీలో పంపిణీ చేసేవారు. కానీ కాలక్రమేణా దీనిని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ కు మార్చారు. ఈ చేప మందుకు అవసరమయ్యే కొర్రమీను చేప పిల్లలను అక్కడే స్టాల్స్ లో అమ్ముతుంటారు. చేప ప్రసాదం కావాలనుకునేవారు అక్కడే డబ్బులిచ్చి చేప పిల్లలను కొనుక్కుంటే సరిపోతుంది.
కానీ ఈ మందు కోసం అనేక ప్రాంతాల నుంచి జనులు పెద్ద సంఖ్యలో వస్తుంటారు. కనుక రష్ సమస్య ఉంటుంది.



## రైతు సమస్యలు పరిష్కరించండి...

# సీఎం రేవంత్‌ని కలిసిన బీజేపీ నేతలు

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సచివాలయంలో బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యేలు రామారావు పటేల్, పైడి రాకేష్ రెడ్డి కలిశారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం, పంటల కొనుగోలు దిశగా నిర్ణయం తీసుకోవాలన్నారు. ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. వడ్ల కొనుగోళ్లను వేగవంతం చేయాలని... వానలకు తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని చెప్పినా అది అమలు కావడం లేదని చెప్పారు. ప్రతి గింజను ప్రభుత్వం కొనాలని అన్నారు. రైతులకు బోనస్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ చేసి రైతులకు ఉపశమనం కల్పించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు రసీదులు ఇవ్వడం లేదని సీఎంకి చెబితే అధికారులను పిలిచి సీఎం ఆదేశాలు జారీ చేశారని చెప్పారు. మిగిలిన రైతు బంధుతో పాటు, రైతు భరోసా నిధులు విడుదల చేయాలని కోరామని అన్నారు. తమ వినతిపై ప్రభుత్వం స్పందించకుంటే బీజేపీ ఉద్యమ కార్యాచరణతో ముందుకు వెళ్తుందని చెప్పారు. దేశంలో పదేళ్లుగా బీజేపీ సుస్థిర పాలనను అందిస్తోందన్నారు.



# ఎన్నికల తనిఖీల్లో... రూ.8,889 కోట్ల సొత్తు స్వాధీనం :ఈసీ

లోక్‌సభ ఎన్నికల వేళ ఓటర్లను ఆకట్టుకోడానికి దేశ వ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రలోభాల పర్వం సాగుతున్నట్టు తెలుస్తోంది. ఈ సందర్భంగా చేపట్టిన తనిఖీల్లో ఇప్పటివరకు రూ. 8,889 కోట్ల మేర విలువైన నగదు, మాదక ద్రవ్యాలు , ఇతర తాయిలాలను స్వాధీనం చేసుకున్నట్టు ఎన్నికల సంఘం ప్రకటించింది. జప్తు చేసిన సొత్తులో మాదక ద్రవ్యాలదే 45 శాతం వాటా అని, రూ. 3958 కోట్ల మేర డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నట్టు వెల్లడించింది. స్వాధీనమైన సొత్తులో నగదు రూపేణా రూ. 849.15 కోట్లు, మద్యం (రూ. 814. 85 కోట్లు), మాదక ద్రవ్యాలు (రూ. 3958 కోట్లు), బంగారం, వెండి వంటి ఆభరణాలు (రూ. 1260.33 కోట్లు), ఇతర ఉచితాలు (రూ. 2006.59 కోట్లు) ఉన్నట్టు ఈసీ తెలియజేసింది.
అత్యధికంగా గుజరాత్‌లో రూ. 1461.73 కోట్ల విలువైన ప్రలోభాలను స్వాధీనం చేసుకున్నట్టు ఈసీ తన నివేదికలో వెల్లడైంది. రాజస్థాన్ (రూ. 1133.82 కోట్లు), పంజాబ్ (రూ. 734.54 కోట్లు), రెండు, మూడు స్థానాల్లో ఉన్నాయి. తెలుగు రాష్ట్రాల్లో చూసుకుంటే ఆంధ్రప్రదేశ్‌లో రూ301. 75 కోట్లు , తెలంగాణలో రూ. 333.55 కోట్లు సొత్తు జప్తు చేసింది.

# ఢిల్లీలో ఫ్రెండ్ షిప్.. గల్లీలో వార్ షిప్



**కోల్ కత్తా:** ఒకళ్ళు పొత్తు అంటారు. ఇంకొకరు లేదు లేదు. మా దారి మాదే అంటారు. ఇలా ప్రారంభం నుంచి అదే మాట. సమావేశాలలో వేదిక పంచుకుంటారు. సమావేశం ముగిసిన తర్వాత కత్తులు దూసుకుంటారు. ఇప్పుడు ఈ ఉపోద్ఘాతం మొత్తం ఎందుకయ్యా అంటే.. పార్లమెంట్ ఎన్నికల ముంగిట.. కాంగ్రెస్ తో సహా పలు ప్రతిపక్ష పార్టీలు ఏర్పాటు చేసిన "ఇండియా" కూటమిలో ఇదంతా జరుగుతున్న తతంగం కాబట్టి. తాజాగా మమతా బెనర్జీ చేసిన వ్యాఖ్యలు కూటమిలో అస్పష్ట స్నేహాన్ని వెల్లడించగా.. కాంగ్రెస్ నాయకులు చేసిన విమర్శలు.. అందులో ఉన్న అతుకుల బొంతను బయటపెట్టాయి. ఇదే సమయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ఆయాచిత బలాన్ని చేకూర్చాయి.పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ హల్దియాలో ఓ ఎన్నికల ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. " భారతీయ జనతా పార్టీ నిధులతో కాంగ్రెస్, సీపీఐ(ఎం) ఎన్నికల్లో పోటీ చేస్తున్నాయి. వారికి ఎట్టి పరిస్థితిలో ఓటు వేయద్దు. వారితో బెంగాల్లో తృణమూల్ కాంగ్రెస్ పార్టీకి ఎట్టి పరిస్థితుల్లో పొత్తు ఉండదు. ఢిల్లీలో మాత్రం ప్రభుత్వ ఏర్పాటుకు సహకరిస్తాం. నేను ఇండియా కూటమిలో భాగస్వామిని. దానికి మా పార్టీ మద్దతు ఇస్తుంది. ఇందులో ఎటువంటి అపార్థం లేదని" మమతా బెనర్జీ వివరించారు. మమతా బెనర్జీ ఈ వ్యాఖ్యలు చేయడమే ఆలస్యం.. కాంగ్రెస్ పార్టీ నేత అధీర్ రంజన్ మండిపడ్డారు. " ఆమె కూటమి నుంచి వెళ్లిపోయారు. ఆమెపై మాకు నమ్మకం లేదు. ఆమె కూడా బిజెపి వైపు వెళ్లొచ్చు. కాంగ్రెస్ పార్టీని సర్వనాశనం చేయాలని చూశారు. మా పార్టీకి 41 నుంచి సీట్లు రావని ఆమె మాట్లాడారు. ఇప్పుడేమో కాంగ్రెస్ పార్టీ, కూటమి అధికారంలోకి వస్తుందని చెప్పారు. గతంలో ఇదే ర్యాలీలో మమతా బెనర్జీ పాల్గొన్నారు. 2021 అసెంబ్లీ ఎన్నికల్లో నందిగ్రామ్ సీటు కోసం బిజెపిని విమర్శించారు. ప్రతీకారం తీర్చుకుంటామని ప్రతిజ్ఞ చేశారు.

# కుటుంబ కలహాలతో తల్లిఇద్దరు కూతుర్ల హత్యఖమ్మం



**ఖమ్మం జిల్లా** తల్లాడ మండలం గోపాలరవుపేట గ్రామంలో విషాదం నెలకొంది. క్షణికావేశం ముగ్గురి ప్రాణాలు బలి తీసుకుంది. గ్రామానికి చెందిన పిట్టల వెంకటేశ్వర్లు అనే వ్యక్తి తన తల్లిని ఇద్దరు కూతుర్ని నరికి చంపిన వైనం కలకలం రేపింది.ఆర్థిక ఇబ్బందులు,కుటుంబ కలహాలు కారణంగా కుటుంబ సభ్యులను చంపి పరారు అయ్యాడు. తల్లి పిట్టల పిచ్చమ్మ(60), ఇద్దరు. కూతుళ్లు పిట్టల నీరజ(10),పిట్టల ఝాన్సీ(6) ను హతమార్చాడు. పోలీసులు నిందితుడికోసం గాలిస్తున్నారు.

# మూడు రోజులుగా ఓడిషాలోడిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు విస్తృత ప్రచారం



**డిప్యూటీ** సీఎం భట్టి విక్రమార్క మల్లు గత బుధవారం నుంచి శుక్రవారం వరకు మూడు రోజులపాటు ఒరిస్సా రాష్ట్రంలో విస్తృతంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. గత మంగళవారం రాత్రి ఆయన నేరుగా ఢిల్లీకి వెళ్లారు. బుధవారం ఉదయం ఢిల్లీ నుంచి రాహుల్ గాంధీతో ప్రత్యేక విమానంలో ఒరిస్సా రాష్ట్రంలోని బోలాంగిరి పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో ప్రచారం నిర్వహించారు. స్థానికంగా ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ఆయన రాహుల్ గాంధీతో కలిసి పాల్గొన్నారు. అదేరోజు రాహుల్ గాంధీతో కలిసి ఆయన నేరుగా ఢిల్లీకి చేరుకున్నారు. గురువారం తిరిగి ఒరిస్సా రాజధాని భువనేశ్వర్ కు చేరుకుని స్థానిక పిసిసి నేతల కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. సోషల్ మీడియా నిర్వాహకులతో ఎన్నికల్లో వ్యవహరించాల్సిన వ్యూహాలను చర్చించారు. గురువారం ఒరిస్సా రాష్ట్రంలోని ఫుల్బని పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో నిర్వహించిన బహిరంగ సభలో ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఒరిస్సా పిసిసి అధ్యక్షుడు శరత్ పట్నాయక్, ఏఐసిసి నాయకులు భక్త చరన్ దాస్, ఆర్. సి. కుంతియా కలిసి డిప్యూటీ సీఎం పాల్గొన్నారు. మొదటి దశలో ఒరిస్సా రాష్ట్రంలోని రాయగడ, భువనేశ్వర్, కేరళ రాష్ట్రంలోని పాల్ ఘాట్ జిల్లాలోని అలత్తూరు పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో ప్రచారం నిర్వహించారు

# మతరహిత రిజర్వేషన్లకు చిరునామా ఎక్కడ...?




రిజర్వేషన్ల చుట్టూ ఎత్తులూ జిత్తులూ కొత్తకాకపోయినా ప్రస్తుత ఎన్నికల్లో అవే ప్రధానంగా మారాయి. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు చెందాల్సిన రిజర్వేషన్లను ముస్లింలకు కట్టబెట్టటానికి ఇండియా కూటమి ప్రయత్నిస్తోందని మోదీ మొదలుకుని బీజేపీ నేతలందరూ ఆరోపణలతో హోరెత్తించారు. మతం ప్రాతిపదికన రిజర్వేషన్లను కల్పించటం రాజ్యాంగ విరుద్ధమని పదేపదే చెబుతున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, కర్ణాటకల్లో ముస్లింలకు 4శాతం రిజర్వేషన్లను కల్పించటం ద్వారా కాంగ్రెస్ దారుణానికి పాల్పడిందనీ ఆరోపించారు. అంతేకాదు బీసీ రిజర్వేషన్లలో కోత వేసి మరీ ఏపీలో వాటిని కల్పించారనీ విమర్శించారు. జరిగింది మాత్రం దీనికి భిన్నం. సత్యాసత్యాలతో పనిలేని ఆరోపణల పర్వంలోకి మన ప్రజాస్వామ్యం ఎప్పుడో దిగజారింది. ముస్లిం రిజర్వేషన్లను వ్యతిరేకించటం బీజేపీ/సంఘ్‌పరివార్‌కు కొత్తకాదు. ఆ వర్గాన్ని ప్రత్యేకంగా చూడటం ఎప్పుడూ సమ్మతం కాదు. ట్రిపుల్ తలాక్ రద్దు, హజ్‌యాత్రకు ఇచ్చే రాయితీల ఉపసంహరణలే అందుకు నిదర్శనం. ముస్లిం రిజర్వేషన్లపై బీజేపీ ఇంతగా విరుచుకుపడటానికి ఇప్పుడో నేపథ్యం ఉంది. బీసీలకు వారి జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్లు పెంచుతామనీ ఇందుకోసం సుప్రీంకోర్టు విధించిన 50 శాతం పరిమితినీ ఎత్తేస్తామని ఇండియా కూటమి ప్రకటించింది. కులగణన వాగ్దానమూ అందులో భాగమే. ప్రజల సామాజిక, ఆర్థిక స్థితిగతుల సర్వేను కూడా కులగణనతో పాటు చేపడతామని చెప్పింది. నవంబరు/డిసెంబరులో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఈ అంశాలతో బరిలోకి దిగినా తెలంగాణలో మాత్రమే గెలిచింది. అందుకే బీజేపీ ఈ ఎన్నికల్లో వీటికి మొదట్లో ప్రాధాన్యం ఇవ్వలేదు. రిజర్వేషన్లను మొత్తంగా రద్దుచేయటానికే 400 లోక్‌సభ సీట్లు గెలవాలని బీజేపీ లక్ష్యంగా పెట్టుకున్నదనే ప్రచారాన్ని కాంగ్రెస్ ముమ్మరం చేసిన తర్వాత పరిస్థితి మారిపోయింది. ముస్లిం రిజర్వేషన్లతో పాటు ఇండియా కూటమి ప్రధాన వాగ్దానమైన సామాజిక%-%ఆర్థిక%-%కులగణన సర్వేపై బీజేపీ విమర్శలను గురిపెట్టింది. హిందువుల ఆస్తుల వివరాలను తెలుసుకుని వాటిని ముస్లింలకు కట్టబెడుతుందనే ఆరోపణలతో ప్రచారాన్ని తీవ్రం చేసింది. కులం, మతం, జాతి, భాషా, జన్మస్థలం ఆధారంగా విచక్షణ చూపకూడదని రాజ్యాంగం నిర్దేశించింది. ఆచరణలోకి వచ్చేసరికి వీటన్నిటికీ మినహాయింపులూ ఉన్నాయి. రిజర్వేషన్ల కల్పనే పెద్ద మినహాయింపు. ఉద్యోగాల్లో, విద్యా సంస్థల్లో స్థానికులకు ప్రాధాన్యత దీని కిందకే వస్తుంది. గిరిజన ప్రాంతాల్లో ఆస్తుల కొనుగోలులో నిషేధాలూ అలాంటివే.. ఇలా చెప్పుకొంటే జాబితా పెద్దదిగానే ఉంటుంది. ప్రస్తుత వివాదం ముస్లింల రిజర్వేషన్లు, హిందువుల ఆస్తుల పంపకం గురించే కాబట్టి, వాటి పరిశీలన ద్వారా సత్యాసత్యాల మధ్య విభజన రేఖలు స్పష్టంగా గుర్తించొచ్చు. హిందువుల ఆస్తులను ముస్లింలకు పంచటం ఎప్పుడూ ఎక్కడా జరగలేదు. ఏ లెక్క ప్రకారం చూసినా ముస్లింలు వెనుకబడే ఉన్నారు. ముఖ్యంగా ఆస్తులు, ఉద్యోగాల విషయంలో హిందూ మధ్య, ఎగువ తరగతితో పోల్చితే వారి స్థానం అట్టడుగునే ఉంది. ముస్లిం రిజర్వేషన్ల సమస్యను నిశితంగా పరిశీలిస్తే చాలా విషయాలు తెలుస్తాయి. అందరికీ తెలిసిన మండల్ కమిషన్ సిఫార్సులను చూద్దాం. దేశంలో ఓబీసీలు (అదర్ బాక్‌వర్డ్ క్లాసెస్) 52 శాతం ఉంటారని కమిషన్ అంచనా వేసింది. ఈ 52 శాతంలో ఉన్న వారందరూ హిందువులు కారు. హిందూయేతర మతాల్లో ఉన్న 8.40 శాతం ఓబీసీలను కూడా 52 శాతంలో కలిపే చూపించింది. హిందూ ఓబీసీలను 43.60 శాతంగానూ. హిందూయేతర ఓబీసీలుగా 8.40 శాతంగానూ లెక్కగట్టింది. 82 ముస్లిం గ్రూపులను ఓబీసీలుగా గుర్తించింది. ఓబీసీలకు 27 శాతం రిజర్వేషన్లను కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో కల్పించాలని సిఫార్సు చేసింది. రిజర్వేషన్లు 50 శాతం దాటకూడదని 1980ల నాటికే సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఎస్సీ, ఎస్టీలకు 15 శాతం, 7.5 శాతం చొప్పున రిజర్వేషన్లు అప్పటికే అమలవుతున్నాయి. మండల్ కమిషన్ జనతా ప్రభుత్వం హయాంలో ఏర్పాటైంది. ఆ ప్రభుత్వంలో జన్‌సంఘ్ పార్టీ (బీజేపీకి పూర్వరూపం) కూడా భాగస్వామి. మండల్ కమిషన్ సిఫార్సులను ఆమోదించటం అంటే ఓబీసీ వర్గంలో భాగంగా ముస్లింలకు రిజర్వేషన్లను కల్పించటానికి అంగీకరించటమే! మండల్ సిఫార్సులపై సుప్రీంకోర్టులో దాఖలైన కేసుల్లో కూడా ముస్లింలను ఓబీసీలుగా పరిగణించటాన్ని సమస్యగా లేవనెత్తలేదు. అందుకే సుప్రీంకోర్టు కూడా ముస్లింలను ఓబీసీలుగా భావించటాన్ని తప్పుపట్టలేదు. ఇక 1955లో ఏర్పాటైన కాకా కలేల్కర్ బీసీ కమిషన్ కూడా 'మోస్ట్ బాక్‌వర్డ్' కేటగిరిలో ముస్లింలలోని వెనుకబడిన వర్గాలను చేర్చింది. మండల్ కమిషన్ కంటే ముందే కొన్ని రాష్ట్రాలు ఓబీసీలకు రిజర్వేషన్లు కల్పించాయి. వాటి వర్గీకరణనూ చేపట్టాయి. వెనుకబడిన ముస్లిం వర్గాలకు రిజర్వేషన్లూ కల్పించాయి. మండల్ కమిషన్ వీటిని పరిగణనలోకి తీసుకుంది. అందుకే కేంద్ర ఓబీసీ జాబితాలో వెనుకబడిన ముస్లిం వర్గాలు/కులాలు/ సమూహాలు చాలానే చేరాయి. 2011 నాటికి రాష్ట్రాల వారీగా కేంద్ర ఓబీసీ జాబితాలో 2,423 కులాలు ఉంటే అందులో 411 కులాలు/వర్గాలు ముస్లింలకు చెందినవి. వీరందరికీ మతంతో సంబంధం లేకుండా వెనుకబాటుతనమే గీటురాయిగా జాబితాలో చోటు కల్పించారు. బీజేపీ పాలిత రాష్ట్రాలకు చెందిన ముస్లిం కులాలూ కేంద్ర జాబితాలో ఉన్నాయి. ముస్లింలకు కల్పించిన అన్ని రిజర్వేషన్లూ మతప్రాదిపదికగానే జరిగాయని రాజకీయంగా వాదించొచ్చు. వాస్తవ దృష్టితో చూస్తే ఆ వాదన నిలబడదు. కాంగ్రెస్ ముస్లిం బుజ్జగింపు విధానంలో భాగంగా వాటిని కల్పించారని సర్దిచెప్పుకోటానికీ ప్రయత్నించొచ్చు. చారిత్రక దృష్టితో చూస్తే ఆ వాదనా నిలబడదు. బ్రిటిషు పాలననాటి స్వదేశీ సంస్థానాలకు బుజ్జగింపు అవసరాలు ఉన్నాయని భావించలేం. అప్పటికి ఓట్ల రాజకీయాల్లేవు. వివిధ వర్గాల సర్దుబాటు అవసరాలు ఉన్నాయి. ట్రావన్‌కోర్ (కేరళ), మైసూరులు హిందూ సంస్థానాలే. 1874లోనే మైసూరులో పోలీసు ఉద్యోగాల్లో ముస్లింలకు రిజర్వేషన్లు కల్పించారు. ట్రావన్‌కోర్‌లో 1937లో ముస్లింలకు, క్రైస్తవులకు రిజర్వేషన్లు ఇచ్చారు. 1956లో ప్రత్యేక కేరళ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కొన్ని మార్పులతో వాటిని కొనసాగించారు. ప్రస్తుతం ముస్లింలకు 12 శాతం రిజర్వేషన్లు అక్కడ ఉన్నాయి. లాటిన్ క్యాథలిక్కులతో పాటు ఎస్సీల నుంచి క్రైస్తవంలోకి మారిన వారికీ రిజర్వేషన్లు ఉన్నాయి. కర్ణాటకలో 1972లో హవనూర్ కమిషన్ సిఫార్సుల ప్రకారం, బాగా వెనుకబడిన కులాల కేటగిరిలో 4 శాతం రిజర్వేషన్లను ముస్లింలకు అమలు చేస్తున్నారు. తమిళనాడులో 95 శాతం ముస్లింలు ఏదోఒక బీసీల కేటగిరిలో ఉన్నారు. ముస్లింలను ప్రత్యేక కేటగిరిగా భావించి రిజర్వేషన్లు ఇవ్వటం కేరళ, కర్ణాటకలో మాత్రమే ఉంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఈ పద్ధతిలో 5 శాతం రిజర్వేషన్లు ఇవ్వటానికి 2004 తర్వాత జరిగిన ప్రయత్నాలకు కోర్టులు అంగీకరించలేదు. 5 శాతం రిజర్వేషన్లను 4 శాతానికి తగ్గిస్తూ (మొత్తం రిజర్వేషన్లు 50 శాతం మించకుండా) ముస్లింల్లో వెనుకబడిన 14 కులాలు/వర్గాలకు వాటిని పరిమితం చేసినా రాష్ట్ర చట్టాన్ని హైకోర్టు కొట్టివేసింది. తాత్కాలికంగా వాటిని కొనసాగించటానికి మాత్రం సుప్రీంకోర్టు 2010లో అనుమతి ఇచ్చింది. ఈ 14 కులాలు/వర్గాలకు కేంద్ర ఓబీసీ జాబితాలో ఇప్పటికీ చోటు లభించలేదు. మొత్తంగా చూస్తే 20 రాష్ట్రాల్లో, 4 కేంద్రపాలిత రాష్ట్రాల్లో ముస్లింలను ఓబీసీలుగా పరిగణించి రిజర్వేషన్లను అమలు చేస్తున్నారు. రాజకీయాలు వాస్తవాలను ఎలా మరుగుపరుస్తాయో తెలుసుకోవాలంటే ఇటీవలే భారతరత్న ప్రకటించిన బిహారీ దివంగత నేత కర్పూరీ ఠాకూర్ వ్యవహారాన్ని కొంత తెలుసుకోవాలి. ఉత్తరాదిన బీసీలకు రిజర్వేషన్లను సమగ్రంగా ఇవ్వటానికి కసరత్తు చేసింది కర్పూరీ ఠాకూరేనని చెప్పాలి. ముస్లింల్లో వెనుకబడిన వర్గాలకు కూడా బీసీ రిజర్వేషన్లలో చోటు కల్పించారు. దాని గురించి ఎవరూ ఇప్పుడు మాట్లాడటం లేదు. కర్పూరీకి భారతరత్న ఇచ్చినందుకు జేజేలు కొట్టినవారే అప్పుడు ఓబీసీ రిజర్వేషన్లను వ్యతిరేకించి అక్కడ ప్రభుత్వం పడిపోయేటట్లు చేశారు. ఇప్పటికీ కులం ప్రాతిపదికగానే రిజర్వేషన్లు అమలవుతున్నాయి. సంపన్నశ్రేణిలోకి వచ్చే వారికి ఓబీసీ రిజర్వేషన్లు వర్తించని మాట నిజమే. కానీ ఆ పరిధిలోకి వచ్చేవారి సంఖ్య చాలాచాలా స్వల్పం. కుల వ్యవస్థ అనేది హిందూ మతానికే పరిమితమనే భావన వాస్తవ పరిశీలనకు నిలబడదు. కులానికి సంబంధించిన అవలక్షణాలన్నీ దేశంలోని ఇతర మతాల్లోనూ కనపడతాయి. ముస్లింలను పరిశీలిస్తే తెలిసేది అదే! ముస్లింలలో ప్రధానంగా నాలుగు సామాజిక విభాగాలు ఉన్నాయి. 1) అష్రఫ్‌లు: వీళ్లు తమ మూలాలను అరబ్బు, ఇరాన్, టర్కీ, అఫ్ఘనిస్తాన్‌ల్లో చూసుకుంటారు. 2) హిందూ అగ్రకులాల నుంచి ఇస్లాంలోకి మారిన వారు కూడా తమని అష్రఫ్‌లుగానే భావించుకుంటారు. 3) అజ్‌లఫ్‌లు: ఎక్కువగా వృత్తి పనివారు, మధ్య కులాల నుంచి వచ్చినవారు ఇందులో చేరతారు. 4) అర్జల్‌లు: అంటరాని కులాల నుంచి ఇస్లాంలోకి మారినవారు ఇందులో ఉంటారు. ఈ విభాగాలు ఇలా ఏర్పడటానికి కులవ్యవస్థ ప్రభావమే ప్రధాన కారణం. అందుకే వివాహాలు కూడా ఈ విభాగాల మధ్య చాలా తక్కువ. మత సిద్ధాంత పరంగా ఇస్లాంలో కులాలకు గుర్తింపు లేదు. అలాగే క్రైస్తవంలోనూ లేదు.

కానీ కమ్మ, రెడ్డి, మాల, మాదిగ క్రైస్తవుల మధ్య కులాలు సృష్టించిన సామాజిక విభజనలు అలాగే కొనసాగుతున్నాయి.

# నిధులేమవుతున్నయ్.....?



**హైదరాబాద్ :** ఎన్నికల నాడు ఓటర్లు, పోలింగ్ సిబ్బందికి వసతులు కల్పించడంలో రిటర్నింగ్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు విఫలమయ్యారు. చాలా పోలింగ్ కేంద్రాల్లో వీల్‌చైర్లు, ర్యాంపులు కనిపించలేదు. ఫలితంగా వృద్ధులు, వికలాంగుల అవస్థలు చెప్పలేనివి. తాగునీటి సదుపాయం కూడా అంతంతే. కొన్ని ప్రభుత్వ పాఠశాలల్లో వెలుతురు సౌకర్యం కూడా కల్పించలేదు. ఇక పోలింగ్ సిబ్బంది ఆకలితో అల్లాడిపోయారు. ఈవీఎంలు పోలింగ్ కేంద్రాలకు తీసుకెళ్లిన ఆదివారం.. పోలింగ్ డే సోమవారం.. రెండురోజులపాటు కడుపు నిండా భోజనం లేక నీరసించారు. పోలింగ్ సిబ్బందికి ఏ ఆహారం ఇవ్వాలన్న దానిపై మెనూ రూపొందించారు. ఉదయం టిఫిన్, స్నాక్స్, మధ్యాహ్నం భోజనం, సాయంత్రం స్నాక్స్‌గా ఏం ఇవ్వాలన్నది పేర్కొన్నారు. ఎండల తీవ్రత నేపథ్యంలో మజ్జిగ/నిమ్మరసంతోపాటు..ప్రతి రెండు గంటలకోసారి ఏదైనా ఆహారం ఉండేలా చూసుకోవాలని సూచించారు. పచ్చి కూరగాయలు, సమోస వంటివీ ఇవ్వాలని మెనూలో ఉంది. పోలింగ్ రోజు మధ్యాహ్నం భోజనంగా ఎగ్ కర్రీ, వెజిటేబుల్‌కర్రీ, చట్నీ, సాంబారు వంటివి ఉండాలి. భోజనంలో పెరుగు తప్పనిసరి. కానీ మెనూ ప్రకారం ఒక్క పోలింగ్ కేంద్రంలోనూ సిబ్బందికి భోజనం అందలేదు. పాచిపోయిన వెజిటేబుల్ బిర్యానీ, నీళ్ల ఉప్మా, చారు వంటివి మాత్రమే ఇచ్చారు. చాలాచోట్ల పెరుగు ఊసే లేదు. ఎన్నికల నాడు ఎండ ఎక్కువగా లేదని నిమ్మరసం/మజ్జిగ వంటివి చాలా చోట్ల ఇవ్వలేదు. 'మీరు సరైన ఏర్పాట్లు చేయరు..విధులకు రామని వినతిపత్రాలిస్తే.. ఇవేం కారణాలు.. క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం.. సస్పెండ్ చేస్తామని హడలెత్తించిన ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో కనీస వసతుల కల్పనను ఎప్పటిలానే పట్టించుకోలేదు. దీంతో మెజార్టీ పోలింగ్ కేంద్రాల్లో సిబ్బంది తీవ్ర అవస్థలు పడ్డారు. సరైన సదుపాయాలు లేక రెండు రోజులు నరకం చూశామని, మరుగుదొడ్లు, బాత్‌రూంలు సరిపడా లేక అవస్థలు పడ్డామని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు.

# పత్రికాస్వేచ్ఛకు ఊరట...!

ఇంగ్లీషు వార్తా వెబ్‌సైట్ 'న్యూస్ క్లిక్' వ్యవస్థాపకుడు ప్రబీర్ పుర్‌కాయస్థకు ఏడు నెలల నిర్బంధం తరువాత ఊరట దొరికింది. బుధవారం నాడు సుప్రీంకోర్టు, విధివిధానాలను పాటించనందుకు గాను, అరెస్టు చెల్లదని చెబుతూ ఆయనను విడుదల చేయమని ఆదేశించింది. గత ఏడాది మనీలాండరింగ్ చట్టం కింద జరిగిన ఒక అరెస్టులో ఇచ్చిన తీర్పును, ఉదాహరిస్తూ, దానిని ఊపా చట్టానికి కూడా అనువర్తింపజేస్తూ జస్టిస్ బి.ఆర్. గవాయ్ నాయకత్వంలోని న్యాయమూర్తుల బెంచ్ తీర్పు చెప్పింది. ఒక పూర్వ ఉదాహరణ ఆధారం చేసుకుని ఇచ్చిన ఈ తీర్పు కూడా ముమ్ముందు అనేక కేసుల విషయంలో పూర్వ ఉదాహరణగా మారే అవకాశముంది. చైనా ప్రభుత్వ సొమ్ము తీసుకుని, భారతదేశానికి అప్రదిష్ట కలిగించే, భద్రతకు హానిచేసే వార్తాప్రచురణ చేస్తున్నారనే ప్రధాన అభియోగం మీద, అతి భయానక చట్టమైన 'ఊపా' కింద ప్రబీర్‌ను, న్యూస్ క్లిక్ ఉన్నతోద్యోగి అమిత్ చక్రవర్తిని 2023 అక్టోబర్ 3వ తేదీ తెల్లవారుజామున ఢిల్లీలో అరెస్టు చేశారు. అప్పటి నుంచి బెయిల్ కోసం ప్రబీర్ ఎన్నిసార్లు న్యాయస్థానాలను ఆశ్రయించినా ఫలితం లేకపోయింది. అమిత్ చక్రవర్తి అప్రూవర్‌గా మారడంతో ఢిల్లీ హైకోర్టు ఈ నెల 8వ తేదీన విడుదల చేసింది. ప్రబీర్ పుర్‌కాయస్థ మీద ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టొరేట్ తీవ్రమైన అభియోగాలు మోపింది. ఊపా చట్టంలోని సెక్షన్లు 13 (చట్టవ్యతిరేకమైన పనులు), 16 (టెర్రరిస్టు చర్య), 17 (టెర్రరిస్టుచర్యల కోసం ధనసమీకరణ), 18 (కుట్ర), 22సి (కంపెనీల, ట్రస్టుల నేరాలు), భారత శిక్షాస్మృతిలోని 153సి (వివిధ ప్రజావర్గాల మధ్య శత్రుభావాన్ని పెంపొందించడం), 120బి (నేరపూరిత కుట్ర) కింద ప్రబీర్ మీద నేరారోపణ చేశారు. ప్రబీర్ పుర్‌కాయస్థ జర్నలిస్టుగా, ప్రజాస్వామికవాదిగా ప్రఖ్యాతులు. 1975 నాటి అత్యవసర పరిస్థితి కాలంలో కూడా ఆయన నిర్బంధాన్ని ఎదుర్కొన్నారు. 'న్యూస్ క్లిక్' నిజానికి విస్తృత ప్రజాదరణ కలిగిన వెబ్‌సైట్ కూడా కాదు.

# మహిళా బిల్లుతోనే సమానత్వం....!

అవనిలో సగం, ఆకాశంలో సగమైన స్త్రీని ఆదిపరాశక్తిగా కొలిచే మన సమాజంలో ఆమె తన ఉనికి కోసం ప్రతిసారి ప్రయత్నించాల్సి వస్తుంది. అయితే అవకాశాలు అందివస్తే తాము ఎవరికి తీసిపోమని కొందరు స్త్రీలు అత్యున్నత పదవులకు సైతం అర్హతలు సాధించి నిరూపిస్తున్నారు. కానీ సగటు మహిళలు మాత్రం అనునిత్యం అగచాట్లు పడుతూనే ఉన్నారు. కానీ పురుషులతో సమానంగా స్త్రీలకు రాజకీయ, ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక హక్కులు కల్పించే చట్టాలు అమలైతే తప్ప రాజ్యాంగంలో పేర్కొన్న సమానత్వం సాధించలేమనేది వాస్తవం. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన మొదట్లో భారతీయ మహిళలు రాజకీయ రంగంలో పురుషులతో సమానంగా పోటీపడి రాణించగలిగారు. అలాంటి వారిలో ముఖ్యులు దేశప్రధానిగా సేవలందించిన శ్రీమతి ఇందిరాగాంధీ. ఆమె సమకాలీన సమాజంలో గొప్ప పరిపాలన దక్షురాలిగా పేరుగాంచారు. ఈ క్రమంలోనే మరికొంత మంది స్త్రీలు రాయబారులుగా, గవర్నర్లుగా, స్పీకర్లుగా, ముఖ్యమంత్రులుగా, మంత్రులుగా ఆ పదవులకే వన్నె తెచ్చారు. వీరిని ప్రేరణగా తీసుకొని రాజకీయాలలోకి రావాల్సిన నేటి భారతీయ మహిళల పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది. స్వాతంత్ర్యం సిద్ధించి 76 సంవత్సరాలు దాటినా దేశానికంతటికీ చట్టాలు చేసే అత్యున్నత సభలలో వారి సంఖ్యను చూసిన, చట్టసభల ప్రాతినిధ్య ఎన్నికల పోటీలో నిలబెట్టడానికి పార్టీలు కేటాయించిన సీట్లను చూసినా ఆశ్చర్యం కలగక మానదు. భారతదేశపు మొదటి రెండు సార్వత్రిక ఎన్నికలలో లోక్‌సభకు పోటీ చేసిన మహిళా అభ్యర్థుల సంఖ్య 45. అది 2019,17వ లోక్‌సభ ఎన్నికల నాటికి 726కి చేరింది. ఇది మొత్తం అభ్యర్థుల్లో కేవలం 9 శాతం. మరోవైపు లోక్‌సభకు పోటీ చేస్తున్న పురుష అభ్యర్థుల సంఖ్య 1957లో 1,474 ఉండగా, 2019 నాటికి 7,322 వరకు పెరిగింది. ప్రస్తుత 18వ లోక్‌సభకు జరుగుతున్న ఎన్నికలలో ఇప్పటి వరకు నాలుగు దశలు పూర్తయ్యాయి. మొత్తం 381 లోక్‌సభ స్థానాలకు ఎన్నికల నిర్వహణ పూర్తయింది. ఈ మొత్తం సార్వత్రిక ఎన్నికల్లో అన్ని పార్టీల తరపున పోటీ చేస్తున్న మహిళా అభ్యర్థుల సంఖ్య వెయ్యి కూడా దాటేలా లేదు. దేశ జనాభాలో 58 కోట్లకు పైగా ఉన్న మహిళలను చట్ట సభల్లో పోటీ చేయించేందుకు పార్టీలు కేటాయించే సీట్లు అంతంత మాత్రమే. దేశంలో ప్రధాన పార్టీలైన భారతీయ జనతా పార్టీ ప్రకటించిన సీట్లలో 16 శాతం, జాతీయ కాంగ్రెస్ 13 శాతం మహిళా అభ్యర్థులకు కేటాయించారు. ప్రధాన పార్టీలే మహిళలకు సీట్లు కేటాయించే విషయంలో ఇలా ఉంటే మిగతా పార్టీల సంగతేంటో మనం ఊహించవచ్చు. తెలంగాణ రాష్ట్రంలోని 17లోక్‌సభ స్థానాలకు 525మంది అభ్యర్థులు పోటీ పడగా.. ఇందులో ప్రధాన పార్టీలు మహిళలకు కేటాయించిన సీట్లు కేవలం ఆరు. తెలంగాణలో పోటీ చేస్తున్న మొత్తం మహిళా అభ్యర్థులు రెండు శాతం దాటడం లేదు. ఇక ఇందులో గెలిచి లోక్ సభలో అడుగు పెట్టేది ఎందరో..! మహిళలకు కేటాయించిన సీట్లలో వారు గెలిచిన సంఖ్యే లోక్ సభలో వారి ప్రాతినిధ్యాన్ని చూపిస్తుంది. పోటీలో ఉన్నంత మాత్రాన వారు ఎన్నికైనట్లు కాదు. 17వ లోక్ సభకు 726 మంది మహిళా అభ్యర్థులలో పోటీ చేస్తే కేవలం 78 మంది మాత్రమే గెలిచారు. ఇది మొత్తం సభలో 14.4 శాతం. అలాగే ఇప్పుడున్న రాజ్యసభలో మహిళా సభ్యుల సంఖ్య కేవలం 11 శాతానికి పరిమితం అయింది. ప్రస్తుతం నిర్వహించబడుతున్న లోక్ సభ ఎన్నికలలోను గెలిచే మహిళా అభ్యర్థుల సంఖ్య కొంచెం అటు ఇటుగా మారినా, 15 శాతానికి మించదనేది నిర్వివాదాంశం. మొత్తం పార్లమెంట్లో సభ్యుల సంఖ్య 790 ఉంటే, మహిళా ప్రతినిధుల సంఖ్య ఎప్పుడూ రెండంకెలు దాటలేదు. ఎన్నో అంతరాలు, అవాంతరాలు, అసమానతలు వీటన్నింటినీ అధిగమించాలంటే మహిళలు విధాన నిర్ణయాలలో భాగస్వాములు కావడం తప్ప వేరే మార్గం లేదు. మహిళా రిజర్వేషన్ బిల్లు అమలు అయ్యేవరకు చట్టసభల్లో వారికి దక్కాల్సిన వాటా దక్కేలా లేదు. మహిళా రిజర్వేషన్ బిల్లు గత సంవత్సరం పార్లమెంటు ఆమోదం పొందినా.. అమలయ్యేది మరో ఐదేళ్లకు కాబట్టి 2029 వరకు వారికి కేటాయించిన 33 శాతం రిజర్వేషన్ అమలు కాదనేది జగమెరిగిన సత్యం. అంతవరకు వారి అసంపూర్ణ ప్రాతినిధ్య సభలనే మనం చూడాల్సి వస్తుంది. అలాంటి వారిలో ముఖ్యులు దేశప్రధానిగా సేవలందించిన శ్రీమతి ఇందిరాగాంధీ. ఆమె సమకాలీన సమాజంలో గొప్ప పరిపాలన దక్షురాలిగా పేరుగాంచారు. ఈ క్రమంలోనే మరికొంత మంది స్త్రీలు రాయబారులుగా, గవర్నర్లుగా, స్పీకర్లుగా, ముఖ్యమంత్రులుగా, మంత్రులుగా ఆ పదవులకే వన్నె తెచ్చారు. వీరిని ప్రేరణగా తీసుకొని రాజకీయాలలోకి రావాల్సిన నేటి భారతీయ మహిళల పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది. స్వాతంత్ర్యం సిద్ధించి 76 సంవత్సరాలు దాటినా దేశానికంతటికీ చట్టాలు చేసే అత్యున్నత సభలలో వారి సంఖ్యను చూసిన, చట్టసభల ప్రాతినిధ్య ఎన్నికల పోటీలో నిలబెట్టడానికి పార్టీలు కేటాయించిన సీట్లను చూసినా ఆశ్చర్యం కలగక మానదు. భారతదేశపు మొదటి రెండు సార్వత్రిక ఎన్నికలలో లోక్‌సభకు పోటీ చేసిన మహిళా అభ్యర్థుల సంఖ్య 45. అది 2019,17వ లోక్‌సభ ఎన్నికల నాటికి 726కి చేరింది. ఇది మొత్తం అభ్యర్థుల్లో కేవలం 9 శాతం. మరోవైపు లోక్‌సభకు పోటీ చేస్తున్న పురుష అభ్యర్థుల సంఖ్య 1957లో 1,474 ఉండగా, 2019 నాటికి 7,322 వరకు పెరిగింది. ప్రస్తుత 18వ లోక్‌సభకు జరుగుతున్న ఎన్నికలలో ఇప్పటి వరకు నాలుగు దశలు పూర్తయ్యాయి. మొత్తం 381 లోక్‌సభ స్థానాలకు ఎన్నికల నిర్వహణ పూర్తయింది. ఈ మొత్తం సార్వత్రిక ఎన్నికల్లో అన్ని పార్టీల తరపున పోటీ చేస్తున్న మహిళా అభ్యర్థుల సంఖ్య వెయ్యి కూడా దాటేలా లేదు. దేశ జనాభాలో 58 కోట్లకు పైగా ఉన్న మహిళలను చట్ట సభల్లో పోటీ చేయించేందుకు పార్టీలు కేటాయించే సీట్లు అంతంత మాత్రమే.

# చైనా, రష్యా బంధం ప్రపంచానికే ప్రయోజనకరం



బీజింగ్ : చైనా, రష్యాల మధ్య బంధం బలోపేతం ఈ రెండు దేశాల, ప్రజల మౌలిక ప్రయోజనాలే కాదు, ఈ ప్రాంతానికి, అలాగే యావత్ ప్రపంచ శాంతి, సుస్థిరత, సౌభాగ్యాలకూ ఎంతో ప్రయోజనకరమని చైనా , రష్యా అధినేతలు ఉద్ఘాటించారు. రష్యా అధ్యక్షుడిగా అయిదో సారి తిరిగి ఎన్నికైన పుతిన్ తన మొదటి అధికారిక పర్యటనకు చైనాను ఎంచుకోవడాన్ని బట్టి ద్వైపాక్షిక సహకార రంగంలో బంధం బలోపేతానికి ఇరు దేశాల నేతలు ఇస్తున్న ప్రాధాన్యతను తెలియజేస్తోందని పరిశీలకులు భావిస్తున్నారు. రష్యా అధ్యక్షుడు పుతిన్ రెండు రోజుల పర్యటన నిమిత్తం గురువారం ఉదయం బీజింగ్‌కు చేరుకున్నారు. తన పర్యటన ఇరు దేశాల సంబంధాల్లో ఒక గొప్ప మైలు రాయిగా నిలిచిపోతుందని పుతిన్ వ్యాఖ్యానించారు. ఇరువురు నేతలు బీజింగ్‌లో సమావేశమై రక్షణ, వాణిజ్య రంగాల్లో సహకారాన్ని మరింత పెపొందించుకోవాలని నిశ్చయించారు. రష్యాతో మంచి భాగస్వామిగా, మంచి మిత్రునిగా, మంచి ఇరుగుపొరుగు దేశంగా ఉంటూ కలసి మెలసి పనిచేయడానికి చైనా సిద్ధంగా ఉందని జిన్‌పింగ్ అన్నారు. స్వేచ్ఛ, న్యాయంతో కూడిన ప్రపంచ వ్యవస్థ కోసం ఇరు దేశాలు శక్తివంచన లేకుండా కృషి చేస్తాయని పుతిన్‌తో చర్చల అనంతరం జిన్‌పింగ్ తెలిపారు. ఈ సంవత్సరం చైనా-రష్యా దౌత్య సంబంధాల 75వ వార్షికోత్సవాలను జరుపుకుంటున్నందున, ద్వైపాక్షిక సంబంధాలను అత్యున్నత స్థాయికి తీసుకెళ్లడమే ఈ ఉత్సవాల ప్రధానోద్దేశంగా ఉంటుందని జిన్‌పింగ్ తెలిపారు. ఎన్ని ఒడిదుడుకులు వున్నా ఒక శతాబ్దంలో మూడువంతుల పాటు చైనా-రష్యా సంబంధాలు అభివృద్ధి చెందుతూ వచ్చాయని పేర్కొన్నారు.

# భారతీయ అమెరికన్ల ప్రాతినిధ్యం పెరగాలి



**వాషింగ్టన్ :** కొన్నేళ్ల నుంచి అమెరికా ఎన్నికల్లో పాల్గొనే భారత సంతతి అమెరికన్ల సంఖ్య పెరుగుతున్నా ఇక్కడ దినదినాభివృద్ధి చెందుతున్న వారి జనాభాకు అనుగుణంగా వారి ప్రాతినిధ్యం ఉండడం లేదని భారత-ఆఫ్రికన్ సంతతికి చెందిన మహిళ, ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ (59) అన్నారు. భారత సంతతి అమెరికన్లు వివిధ అంచెల ఎన్నికల్లో మరింత ఎక్కువ సంఖ్యలో పోటీచేయాలని హారిస్ సూచించారు. డెమోక్రటిక్ పార్టీకి అనుబంధమైన ఇండియన్ అమెరికన్ ఇంపాక్ట్ సంస్థ బుధవారం నిర్వహించిన సభలో ఆమె ప్రసంగించారు. ఈ సంస్థ అమెరికా ఎన్నికల్లో పోటీచేసే భారతీయ అమెరికన్లకు ఆర్థికంగా, ఇతర మార్గాల్లో సహాయ సహకారాలు అందిస్తుంది. అమెరికా పార్లమెంటు (కాంగ్రెస్)లో ప్రస్తుతం అయిదుగురు భారతీయ అమెరికన్ సభ్యులున్నారు. 2024 చివరికి వీరి సంఖ్య 10కి పెరుగుతుందని ఇంపాక్ట్ సంస్థ అంచనా. నవంబరు అధ్యక్ష ఎన్నికల్లో చాలా రాష్ట్రాల్లో ఫలితాలను భారతీయ అమెరికన్ ఓటర్లు ప్రభావితం చేయగలరని భావిస్తున్నారు. కమలా హారిస్ అమెరికా ఉపాధ్యక్ష పదవికి ఎన్నికైన తొలి మహిళే కాదు తొలి భారతీయ అమెరికన్ కూడా. ఈ ఏడాది జరగనున్న ఎన్నికల్లో ఆమె ఉపాధ్యక్ష పదవికి పోటీచేస్తున్నారు.

# ప్రతీ టెండర్ నుంచి 1.5 శాతం కమిషన్ వసూలు...!



రాంచీ : జారండ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి అలంగీర్ ఆలం తన శాఖలో అమలు చేయబడిన ప్రతీ టెండర్ నుంచి 1.5 శాతం కమిషన్ వసూలు చేసేవారని ఈడీ గురువారం ఆరోపించింది. మనీలాండరింగ్ కేసులో అలంగీర్ ఆలంను ఈడీ బుధవారం అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. ప్రత్యేక పిఎంఎల్ఎ ప్రభాత్ కుమార్ శర్మ కోర్టు ముందు మంత్రిని గురువారం ఈడీ హాజరుపర్చింది. ఈ సందర్భంగా ఈడీ ఈ ఆరోపణలు చేసింది. ఈ నెల 6న ఆలం వ్యక్తిగత కార్యదర్శి సంజీవ్ కుమార్ లాల్, మంత్రి ఇంటి పని మనిషి జహంగీర్ ఆలమ్ ఫ్లాట్లలో జరిపిన దాడుల్లో మొత్తంగా రూ 37.5 కోట్లు స్వాధీనం చేసుకున్నట్లు కోర్టుకు తెలిపింది. వీరిద్దరిని ఇప్పటికే ఈడీ అరెస్టు చేసింది. మంత్రి సూచనలు మేరకే ఈ నగదు వారు సేకరించినట్లు పేర్కొంది. మంత్రి తన శాఖలో అమలు చేయబడిన ప్రతీ టెండర్ నుంచి 1.5 శాతం కమిషన్‌ను వసూలు చేసేవారని ఆరోపించింది. టెండర్లు నిర్వహించడం, ఇంజనీర్ల నుంచి కమీషన్ వసూలు చేయడంలో లాల్ కీలక పాత్ర పోషిస్తాడని పేర్కొంది. గ్రామీణాభివృద్ధి శాఖలో పై నుంచి కిందిస్థాయి వరకూ అనేక మంది అధికారులు ఈ వసూలు కార్యక్రమంలో పాల్గొంటున్నారని, వాటన్నింటిని వెలికితీయాల్సి ఉందని ఇడి కోర్టు తెలిపింది. గత ఏడాదిలో గ్రామీణాభివృద్ధి శాఖ మాజీ చీఫ్ ఇంజనీర్ వీరేంద్ర కుమార్ రామ్‌ను అరెస్టు చేసినట్లు ఈడీ తెలిపింది. జార?ండ్ అవినీతి నిరోధక శాఖ కేసు, ఢిల్లీ పోలీసుల ఆర్థిక నేరాల నిరోధక శాఖ 2023 మార్చిలో నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా విచారణ చేస్తున్న ఒక మనీలాండరింగ్ కేసులో వీరేంద్ర కుమార్ రామ్‌ను అరెస్టు చేసినట్లు ఈడీ తెలిపింది.

# ప్రత్యేక ట్రీట్‌మెంట్‌లేమీ లేవు!

**న్యూఢిల్లీ :** ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రివాల్ పట్ల ప్రత్యేకంగా వ్యవహరించారని కేంద్ర మంత్రి అమిత్‌షా పరోక్షంగా చేసిన విమర్శలకు సుప్రీం దీటుగా బదులిచ్చింది. కేజ్రీవాల్‌కు బెయిల్ మంజూరు విషయంలో ప్రత్యేక ట్రీట్‌మెంట్ ఇచ్చినట్లు వస్తున్న ప్రచారంలో వాస్తవం లేదని కోర్టు తేల్చి చెప్పింది. తమ తీర్పుపై విమర్శనాత్మకమైన విశ్లేషణలొస్తే తప్పక స్వీకరిస్తామని పేర్కొంది. కేజ్రివాల్ ఎన్నికల ప్రచారంలో చేసిన వ్యాఖ్యలు బెయిలు షరతులను ఉల్లంఘించేవిగా ఉన్నాయంటూ ఇడి చేసిన ఫిర్యాదును పరిశీలించిన సందర్భంగా జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపంకర్ దత్తాలతో కూడిన ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. ''ఎవరికీ ఎలాంటి మినహాయింపులు లేవు.



మేం న్యాయమని అభిప్రాయపడినదాన్నే మా ఉత్తర్వుల్లో పేర్కొన్నాం'' అని బెంచ్ పేర్కొంది. బుధవారం కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ఒక వార్తా సంస్థకు ఇంటర్వ్యూ ఇస్తూ, కేజ్రివాల్ బెయిల్‌పై విమర్శలు చేశారు.

# ఎట్టకేలకు ఆ హోర్డింగ్ ఓనర్‌ను పట్టుకున్న పోలీసులు



**ముంబయి :** ముంబయిలోని ఘాట్‌కోపర్ వద్ద గత మూడు రోజుల క్రితం హోర్డింగ్ కుప్పకూలి 16 మంది మృతి చెందిన విషయం తెలిసిందే. అయితే ఈ హోర్డింగ్ పెట్టింది ఈగో మీడియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ. ఆ కంపెనీ యజమాని భవేశ్ భిండే. ఈ హోర్డింగ్ కూలిన దగ్గర నుంచి ఈ కంపెనీ ఓనర్‌ని పట్టుకునేందుకు ముంబై పోలీసులు గాలిస్తున్నారు. దానికోసం పోలీసులు చాలా సీక్రెట్ ఆపరేషన్‌ను చేపట్టారు. గత మూడురోజులుగా పోలీసులకు చిక్కకుండా తప్పించుకుని తిరుగుతున్న భవేశ్ భిండేను ఎట్టకేలకు శుక్రవారం ఉదయం ఉదరుపూర్‌లో పోలీసులు అరెస్టు చేశారు. కాగా, 120 ఫీట్ల ఎత్తున హోర్డింగ్ కూలి 16 మంది మృతి చెందారు. మరో 75 మంది గాయపడ్డారు. ఈ ప్రమాదం జరిగిన రోజే భవేశ్ భిండే పరారయ్యాడు. తొలుత లోనావాలా, ఆ తర్వాత థానే, అక్కడి నుంచి అహ్మదాబాద్‌కు భవేశ్ వెళ్లాడు. అహ్మదాబాద్ నుంచి ఉదరుపూర్ చేరుకుని అక్కడ ఓ హోటల్‌లో మరో పేరుతో దాక్కున్నట్లు పోలీసులు గుర్తించారు. సీక్రెట్ ఆపరేషన్‌లో భాగంగా క్రైం బ్రాంచ్ పోలీసులు ఆ హోటల్‌కి చేరుకుని భవేశ్‌ని అరెస్టు చేశారు. భవేశ్‌ని పట్టుకునేందుకు ముంబై పోలీసులు ఎనిమిది బృందాలుగా మారి అతన్ని పట్టుకున్నారు.

# ప్రధాని మోదీపై మండిపడ్డ శివసేన....

## (యూబీటీ) నాయకుడు సంజయ్ రౌత్



**ముంబయి :** దేశ వాణిజ్య రాజధాని ముంబయిలో ఇటీవల ఇనుప హోర్డింగ్ కుప్పకూలి 16 మంది ప్రాణాలు కోల్పోయిన ప్రాంతం మీదుగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ రోడ్ షో నిర్వహించడం అమానవీయమని శివసేన (యూబీటీ) రాజ్యసభ సభ్యుడు సంజయ్‌రౌత్ విమర్శించారు. బుధవారం ఘాట్‌కోపర్ ఈస్ట్ నుంచి ఘాట్‌కోపర్ వెస్ట్ వరకు ప్రధానమంత్రి రోడ్‌షో కోసం 12 గంటల మెట్రో రైలు సేవలను నిలిపివేశారని, రహదారులను మూసివేశారని గురువారం ఆయన ఆరోపించారు. ''ఒక వ్యక్తి ప్రచారం కోసం రోడ్లను మూసివేయడం, ప్రజలకు అసౌకర్యం కలిగించడం గతంలో ఏనాడూ చోటుచేసుకోలేదు. హోర్డింగ్ కూలి ప్రజలు మరణించిన ప్రాంతంలో రోడ్‌షో నిర్వహించడం అమానవీయం'' అని పేర్కొన్నారు. ఘాట్‌కోపర్‌లోని సమతా నగర్‌లో సోమవారం సాయంత్రం 4.30 గంటలకు 100 అడుగుల ఎత్తైన ఇనుప హోర్డింగ్ బలమైన ఈదురు గాలుల కారణంగా పక్కనే ఉన్న పెట్రోల్ పంపుపై పడిన సంగతి తెలిసిందే. హోర్డింగ్ కూలిన ప్రాంతంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ రోడ్ షో నిర్వహించడంపై ఎన్‌సీపీ (ఎస్పీ) తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఇందుకు సంబంధించి లోక్‌సభ ఎన్నికల్లో ముంబయి నగరంలో భాజపా, దాని మిత్రపక్షాలు కర్మఫలం అనుభవిస్తాయని ఆ పార్టీ అధికార ప్రతినిధి క్లాయిడ్ క్రాస్టో ఓ ప్రకటనలో పేర్కొన్నారు. హోర్డింగ్ ప్రమాదం కారణంగా విషాదం అలముకున్న సమయంలో.. గోరుచుట్టుపై రోకలి పోటు అన్న చందంగా ప్రధాని రోడ్ షో సాఫీగా సాగడం కోసం పోలీసులు రహదారులను మూసివేశారని, మెట్రో, లోకల్ రైలు సేవలను రద్దు చేశారని ఆయన ఆరోపించారు.

# రోజూ ఈ జ్యూస్ తాగితే ఇన్ని లాభాలా....?

జీర్ణ సమస్యలతో బాధపడేవారికి పైనాపిల్ జ్యూస్ చాలా మేలు చేస్తుంది. మీరు అతిసారం, కడుపు నొప్పి, మలబద్ధకం లేదా ఉబ్బరంతో బాధపడుతుంటే, పైనాపిల్ రసం మీకు సరైనది. ఇది జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఈ పండులో లభించే కాల్షియం, మెగ్నీషియం, ఇతర పోషకాలు పైనాపిల్స్‌లో తగినంత పరిమాణంలో కనిపిస్తాయి. ఇది ఎముకలు, దంతాలను బలపరుస్తుంది. పైనాపిల్ రసంలో పోషకాలు సమృద్ధిగా లభిస్తాయి. ముఖ్యంగా మాంగనీస్, కాపర్, విటమిన్ బి6, విటమిన్ సి పుష్కలంగా ఉంటాయి. ఈ పోషకాలన్నీ ఎముకల ఆరోగ్యం, రోగనిరోధక శక్తి, గాయం నయంకావటం, శక్తి ఉత్పత్తి చేయటానికి, కణజాల సంశ్లేషణలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. ఇందులో ఐరన్, కాల్షియం, ఫాస్పరస్, జింక్, కోలిన్, విటమిన్లు కె, బి కూడా ఉంటాయి. పైనాపిల్ యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సి అద్భుతమైన మూలం. ఇది గుండె ఆరోగ్యాన్ని ప్రోత్సహించడంలో సహాయపడుతుంది. పైనాపిల్ జ్యూస్ తాగడం వల్ల గుండె సంబంధిత వ్యాధులు రాకుండా ఉంటాయి. పైనాపిల్ రసంలో విటమిన్ ఎ లభిస్తుంది. ఇది కంటి చూపును మెరుగుపరచడంలో సహాయపడుతుంది. పిల్లలకు పైనాపిల్ జ్యూస్ ఇవ్వడం వల్ల కంటి చూపు మెరుగుపడుతుంది. అనేక రకాల క్యాన్సర్‌తో పోరాడవచ్చు.. బ్రోమెలైన్ జీర్ణక్రియ, గుండె ఆరోగ్యంతో పాటు అనేక రకాల క్యాన్సర్‌ల నుండి మిమ్మల్ని కాపాడుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. ఆస్తమా లక్షణాలను కూడా తగ్గించవచ్చు. పైనాపిల్ రసం ఉబ్బసంతో ఇబ్బంది పడేవారికి కూడా మేలు చేస్తుంది. పైనాపిల్ జ్యూస్‌లో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉ



న్నాయి. ఇది మీ శరీరాన్ని డ్యామేజ్ నుండి, ఇతర వ్యాధుల నుండి కాపాడుతుంది. ఇందులో బ్రోమెలైన్ అనే ఎంజైమ్‌ల సమూహం కూడా ఉంటుంది. ఇది వాపును తగ్గిస్తుంది, జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచుతుంది.

## ఈ లక్షణాలు మధుమేహానికి సంకేతాలు......!



డయాబెటిక్ బాధితుల్లో రాత్రి నిద్రలో తరచుగా మేలకువ రావటం, లేదంటే పూర్తిగా నిద్రలేకపోవడం వంటి నిద్ర సమస్యలు ఉండవచ్చు. తరచూ మూత్రం రావడం. దాహం ఎక్కువగా వేస్తుంది. గొంతు ఎండిపోతున్నట్లు ఉంటుంది. అకారణంగా బరువు తగ్గడం, బాగా నీరసం. చూపు మందగిస్తుంది. తరచూ పంటి చిగుళ్లలో ఇన్ఫెక్షన్లు వస్తాయి. రాత్రుళ్లు నిద్రలో దాహం వేయటం, పదే పదే లేవడం వంటి సమస్యను ఎదుర్కొంటున్నట్లయితే, ఇది కూడా మధుమేహానికి సంకేతం. శరీరంపై గాయాలు త్వరగా మానవు. అతిగా ఆకలి వేస్తుంది. కాళ్లలో స్పర్శ తగ్గుతుంది. కొంతమందికి కాళ్లు తిమ్మిర్లు ఎక్కుతాయి. రక్తంలో చక్కెరల స్థాయులు నిర్ధారిత మోతాదుకు మించి పెరిగితే మధుమేహం ఉన్నట్లే. కొందరిలో తరచూ ఆయాసం, వాంతులు, విరేచనాలు, చర్మం, మర్మాయవయాల వద్ద ఇన్ఫెక్షన్లు కనిపించవచ్చు. వృషణాలలో దురద. అంగంలో మంటగా ఉండటం. శృంగార కోరికలు సన్నగిల్లడం. చర్మం ముడత పడటం. కొంతమందిలో ఫ్యాన్ ఫుల్ స్పీడ్‌తో తిరుగుతున్నప్పటికీ ఒంటిపై చెమటలు పడుతుంటాయి. ఇలాంటి సందర్భాల్లో కూడా ఒకసారి మీ గ్లూకోజ్ స్థాయిని చెక్ చేసుకోండి. ఇది కూడా మధుమేహానికి సంకేతం కావొచ్చు. టైప్-2 డయాబెటిస్ తొలిదశలో గుర్తించడం కష్టం. రక్త నాళాలు, మూత్రపిండాలు, గుండె సమస్యలు వచ్చిన తర్వాతే ఎక్కువ మంది గుర్తిస్తారు. ఇకపోతే, డయాబెటిక్ బాధితులు తీసుకోవాల్సిన ముఖ్యమైన జాగ్రత్తలు శారీరక శ్రమ అవసరం. అంటే వ్యాయామం, నడక, ఇతరత్రా పనులు చేయాలి. రోజుకు కనీసం 30 నిమిషాలు వ్యాయామం చేయాలి. ఆఫీసుల్లో ఎక్కువ సేపు కుర్చొని పనిచేయాల్సిన వచ్చినప్పుడు.. మధ్య మధ్యలో లేచి చిన్న చిన్న వ్యాయమాలు చేయండి. జంక్ ఫుడ్, ఫాస్ట్ ఫుడ్, వేపుళ్లు తదితర వంటకాలకు దూరంగా ఉండండి. మధుమేహం ఉన్నవారు వైద్యులు ఇచ్చే మందులను క్రమం తప్పకుండా వాడాలి.

## నానబెట్టిన ఎండుద్రాక్ష నీరే కదా అని పారేస్తున్నారా?



నానబెట్టిన బాదం, వాల్ నట్స్ ను ఉదయాన్నే తినే అలవాటు చాలా మందికి ఉంటుంది. ఇందులో ఎండు ద్రాక్ష కూడా ఉంటుంది. నానబెట్టిన ఎండుద్రాక్ష ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. కానీ చాలా సందర్భాలలో నానబెట్టిన ఎండుద్రాక్షను తింటారు. కానీ నీటిని పారేస్తుంటారు. కానీ అసలు పొరపాటు ఇక్కడే చేస్తుంటారు. పోషకాహార నిపుణుల అభిప్రాయం ప్రకారం, నానబెట్టిన ఎండు ద్రాక్ష ఎంత పోషకమైనదో.. నీరు కూడా అంతే. ఎండుద్రాక్ష నానబెట్టిన నీరు డిటాక్స్ వాటర్‌గా పనిచేస్తుంది. ఇది శరీరంలో పేరుకుపోయిన టాక్సిన్స్ ను బయటకు పంపుతుంది. ఎండుద్రాక్ష నానబెట్టిన నీరు శరీరాన్ని హైడ్రేట్ గా ఉంచడంలో సహాయపడుతుంది. ఈ నీరు జీర్ణక్రియకు కూడా సహాయపడుతుంది. ఎండుద్రాక్షను నీటిలో నానబెట్టి తాగడం వల్ల కలిగే ప్రయోజనాలను చూడండి. నానబెట్టిన ఎండుద్రాక్షను ఎప్పుడూ పారేయకండి. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇది ఫ్రీ రాడికల్స్ నుండి శరీరాన్ని రక్షిస్తుంది. ఈ నీటిలో ఉండే విటమిన్లు, మినరల్స్ రోగనిరోధక శక్తిని కూడా మెరుగుపరుస్తాయి. ఎండుద్రాక్ష నానబెట్టిన నీటిని డిటాక్స్ వాటర్‌గా తాగడం వల్ల శరీరంలో శక్తి స్థాయిలు పెరుగుతాయి. శారీరక మంట తగ్గుతుంది. కాలేయ పనితీరు మెరుగుపడుతుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది. అలాగే బరువును తగ్గిస్తుంది. మీరు అధిక రక్తపోటుతో బాధపడుతున్నట్లయితే, మీరు తప్పనిసరిగా నీటిలో నానబెట్టిన ఎండుద్రాక్షను తీసుకోవాలి. ఈ నీటిలో పొటాషియం ఉంటుంది. ఇది రక్తపోటును అదుపులో ఉంచుతుంది. అంతేకాకుండా, ఈ పానీయంలో ఐరన్ ఉంటుంది. ఇది రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయిని పెంచడంలో సహాయపడుతుంది. మీరు మలబద్ధకంతో బాధపడుతుంటే, నీటిలో నానబెట్టిన ఎండుద్రాక్షను తాగండి. ఈ పానీయంలో ఉండే ఫైబర్ జీర్ణవ్యవస్థ, ప్రేగుల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఎండుద్రాక్ష నానబెట్టిన నీరు శరీరంలో పేరుకుపోయిన అన్ని కాలుష్య కారకాలను బయటకు పంపడానికి సహాయపడుతుంది. 10-15 ఎండుద్రాక్షలను ఒక కప్పు నీటిలో రాత్రంతా నానబెట్టండి. మరుసటి రోజు ఉదయం నానబెట్టిన ఎండుద్రాక్షను తినండి. దానితో ఎండుద్రాక్ష నానబెట్టిన నీటిని తాగండి.

## వీటిని డైట్‌లో చేర్చుకుంటే.. ఖచ్చితంగా బరువు తగ్గుతారు..



భారతీయ వంటకాల్లో ఉపయోగించే మసాలాలు చాలా ఫేమస్. వీటిని కేవలం వంటలకు మాత్రమే కాకుండా.. ఇతర ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయి. పూర్వం మందులు సరిగ్గా లేనప్పుడు.. వీటినే చికిత్సకు ఉపయోగించేవారు. ఈ మసాలాల్లో లవంగాలు కూడా ఒకటి. లవంగాలను పలు రకాల ఆహార పదార్థాల్లో ఉపయోగిస్తూ ఉంటారు. లవంగాల్లో ఎన్నో ఆరోగ్య కరమైన పోషకాలు ఉన్నాయి. వీటితో అనేక వ్యాధులను నయం చేసుకోవచ్చు. లవంగాల్లో పలు రకాల యాంటీ ఆక్సిడెంట్లు కూడా లభ్యమవుతాయి. లవంగాలు తీసుకోవడం వల్ల శరీరంలో రోగ నిరోధక శక్తి అనేది పెరుగుతుంది. దీని వల్ల పలు రకాల సీజనల్ వ్యాధులతో పోరాడే శక్తి లభిస్తుంది. లవంగాలతో నోటి ఆరోగ్యాన్ని కూడా మెరుగు పరచుకోవచ్చు. దంతాలు, చిగుళ్ల సమస్యలు, నోటి దుర్వాసన తగ్గించుకోవచ్చు. లవంగాల్లో ఉండే యాంటీ బ్యాక్టీరియల్ గుణాలతో... శరీరంలోని ఫ్రీ రాడికల్స్ సమస్యను తగ్గించుకోవచ్చు. వీటితో క్యాన్సర్, గుండె జబ్బులు, డయాబెటీస్ వంటి వాటిని కంట్రోల్ చేయవచ్చు. లవంగాలతో ముఖ్యంగా బరువు కూడా తగ్గొచ్చు. వెయిట్ లాస్ అయ్యేందుకు చాలా రకాలుగా లవంగాలను యూజ్ చేయవచ్చు.

## ఈ ఫుడ్ కాంబినేషన్ల జోలికి పోకండి....



కొన్ని కొన్ని ఫుడ్ కాంబినేషన్లు ఎంతో రుచిగా ఉంటాయి. అలాగే ఆరోగ్యానికి కూడా చాలా మంచిది. హెల్త్‌కి చాలా మేలు చేస్తాయి. కానీ కొన్ని రకాల ఫుడ్ కాంబినేషన్లకు మాత్రం చాలా దూరంగా ఉండాలని ఆయుర్వేదం చెబుతోంది. ఈ ఫుడ్ కాంబినేషన్ల వల్ల మీ ఆరోగ్యంపై సైడ్ ఎఫెక్ట్స్ ప్రభావం ఎక్కువగా ఉంటుందని, పలు రకాల సమస్యలు రావొచ్చని ఆయుర్వేదం చెబుతుంది. అయితే కొంత మంది తెలియక ఈ ఫుడ్ కాంబినేషన్స్ కలిపి తింటారు. ఆ తర్వాత అనేక సమస్యల్ని ఎదుర్కొనాల్సి వస్తుంది. వీటి వల్ల శరీరంలో జీర్ణ వ్యవస్థలో వ్యర్థాలు, ట్యాక్సిన్స్ పేరుకుపోతాయి. ఈ బ్యాడ్ ఫుడ్ కాంబినేషన్స్ వల్ల మీకు పోషకాహారాలు సరిగా అందవు. పైగా సమస్యలు కూడా తలెత్తుతాయి. కాబట్టి ఇలాంటి ఫుడ్ కాంబినేషన్లకు దూరంగా ఉండటం మంచిది. మరి ఆ బ్యాడ్ ఫుడ్ కాంబినేషన్లు ఏంటో ఇప్పుడు చూద్దాం. పండ్లు - పాలు: ఆయుర్వేదం ప్రకారం పండ్లు, పాలు కలిపి అస్సలు తీసుకోకూడదు. వీటి వల్ల జీర్ణ సమస్యలు తలెత్తవచ్చు. అంతే కాకుండా ఉబ్బరం, గ్యాస్, అజీర్తి వంటి సమస్యలు రావచ్చు. కేవలం మామిడి పండ్లను మాత్రమే పాలతో కలిపి తీసుకోవచ్చు. అది కూడా తీపి మామిడి ఒడ్లను మాత్రమే ఎంచుకోవాలి. ఇతర పండ్లతో పాలను కలిపి తీసుకోకూడదు. పాలకూర - పనీర్: చాలా మందికి పాలక్ పనీర్ అనేది మంచి ఫుడ్ కాంబినేషన్. చపాతీ, రోటీ, అన్నం, పులావ్ వేటిల్లో అయినా ఇది చాలా రుచిగా ఉంటుంది. ఎంతో ఇష్ట పడి మరీ తింటారు. కానీ వీటిని తినడం వల్ల అనారోగ్య సమస్యలు తలెత్తవచ్చు. ఇవి రెండు కూడా పోషకాహారాలైన పదార్థాలు. కానీ తినకూడదు. పనీర్ లో ఉండే క్యాల్షియంను.. పాలకూరలో ఉండే ఇనుము.. శరీర శోషించుకోకుండా అడ్డు పడుతుంది. హనీ - హాట్ వాటర్: చాలా మంది వెయిట్ లాస్ అయ్యేందుకు వేడి నీళ్లలో తేనె కలుపుకుని తాగుతారు. కానీ ఆయుర్వేదం ప్రకారం మాత్రం ఇలా అస్సలు తీసుకోకూడదు. ఇలా తాగడం వల్ల హెల్ప్ చేసే.. ఎంజైమ్‌లు, యాంటీ ఆక్సిడెంట్లు నాశనం అవుతాయి. హానికర సమ్మేళనాలు ఏర్పడతాయి. వీటి వల్ల సమస్యలు తలెత్తవచ్చు. ఐస్ క్రీమ్ - గులాబ్ జామూన్: పెళ్లిల్లు, ఫంక్షన్‌లలో ఐస్ క్రీమ్ విత్ గులాబ్ జామూన్ తింటూ ఉంటారు. ఇది సూపర్ కాంబినేషన్. కానీ ఇలా తినడం అస్సలు మంచిది కాదని ఆయుర్వేదం చెబుతుంది. వీటిని తినడం వల్ల జీర్ణ సంబంధిత సమస్యలు వస్తాయి. అదే విధంగా పాలు-చేపలు, ఖర్జూరం-పాలు కాంబినేషన్లు కూడా తీసుకోకూడదు.

## రాత్రి పూట చపాతి తినాలా...?



ఊబకాయం లేదా ఒబేసిటీ.. ఈ మధ్యకాలం చాలామందిని వేధిస్తున్న సమస్య. ఉరుకుల పరుగులు జీవితం.. పైగా రోజురోజుకూ మారిపోతున్న లైఫ్‌స్టైల్‌తో ఈ కాలం యువతను ఈ సమస్య పట్టిపీడిస్తోంది. రెగ్యులర్ డైట్‌లో క్యాలరీలు ఎక్కువ కావడం, శారీరిక శ్రమ లేకపోవడం.. అలాగే టైంకి సరిగ్గా తినకపోవడం.. ఇవి జరుగుతున్నాయ్. ఇక ఇలా ఉంటే మీ ఆరోగ్యానికే ప్రమాదమని అంటున్నారు వైద్య నిపుణులు. ఇదిలా ఉండగా.. చాలామంది రాత్రుళ్లు అన్నం బదులుగా జొన్న రొట్టెలు, రోటీ లేదా చపాతీలు లాంటివి తింటుంటారు. రాత్రిపూట ఎక్కువగా వైట్ రైస్ బదులే.. ఈ చపాతీలు తినడానికే ప్రాధాన్యత ఇస్తారు. ఎందుకంటే.! చపాతీలను తయారు చేసే గోధుమపిండిలో విటమిన్ బీ, ఇ, కాల్షియం, ఐరన్, జింక్, సోడియం, పోటాషియం, మెగ్నీషియం వంటివి పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరానికి కావాల్సినంత శక్తిని ఇస్తాయి. పైగా వైట్ రైస్ కంటే త్వరగా చపాతీలు జీర్ణం అవుతాయి. ఇక చపాతీలను కాల్చేటప్పుడు తక్కువ నూనె వేసి కాల్చితే.. అన్నంతో పోలిస్తే క్యాలరీలు కూడా తక్కువ ఉంటాయి. రెండు లేదా మూడు చపాతీలు తింటేనే మనకు కడుపు నిండిన ఫీలింగ్ ఉంటుంది. దీని వల్ల మన బరువు కూడా కంట్రోల్‌లో ఉంటుంది. అయితే రాత్రిపూట అప్పుడే చేసుకుని చపాతీలు తినడం కంటే.. నిల్వ ఉన్న చపాతీలు తినడం వల్ల అనేక లాభాలు ఉన్నాయని వైద్యులు చెబుతున్నారు. మిగిలిపోయిన చపాతీలు తినడం వల్ల బ్లడ్ ప్రెషర్ లెవెల్స్ సమతుల్యంగా ఉండటమే కాకుండా కడుపునొప్పి సమస్య కూడా ఉండదని అంటున్నారు. గ్యాస్, కాన్స్టిపేషన్, ఎసిడిటీ వంటి సమస్యలు దూరం అవుతాయట. డయాబెటిస్ కంట్రోల్‌లో ఉంటుందట. పాలల్లో నానబెట్టుకుని తీసుకునే చపాతీలతో కూడా ఇన్నే ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయన్నారు. కాగా, మీరు ఏదైనా డైట్ ఫాలో అయ్యే ముందు కచ్చితంగా మీ డాక్టర్‌ను సంప్రదించండి.. పై వార్త కేవలం పలు అధ్యయనాలు ఆధారంగా ప్రచురితం చేసింది మాత్రమే.


## పోషకాల దానిమ్మ


### ఈ సమస్యలున్న వారు తినకూడదంట..




పండ్లు మన ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. రెగ్యులర్‌గా పండ్లు తినేవారికి జబ్బులు అంత తేలికగా దరిచేరవు. అందుకే.. వైద్యులు పండ్లను తినాలని సూచిస్తుంటారు. ఎందుకంటే.. పండ్లలో పోషకాలతోపాటు.. వ్యాధులను నివారించే లక్షణాలను కలిగి ఉంటాయి.. అలాంటి పండ్లలో దానిమ్మ ఒకటి.. దానిమ్మ పండు.. చాలా రుచిగా.. తీపిగా ఉంటుంది. ఇది అనేక వ్యాధుల నివారణకు కూడా ఉపయోగపడుతుంది. రక్తహీనత, పలు సమస్యల నివారణకు దానిమ్మపండు తినాలని వైద్యులు సూచిస్తున్నారు. దానిమ్మ పండులో విటమిన్ సి, బి ఉంటాయి. ఇందులో మెగ్నీషియం, పొటాషియం, ఫాస్పరస్, సెలీనియం, జింక్ పుష్కలంగా ఉన్నాయి. అయితే.. దానిమ్మ పండు తినడం వల్ల కలిగే ప్రయోజనాలతో పాటు, కొన్ని నష్టాలు కూడా ఉన్నాయి. దానిమ్మ తినడం వల్ల కలిగే లాభాలు, నష్టాలు ఏంటో తెలుసుకోండి.. దానిమ్మలో యాంటీ ఆక్సిడెంట్ గుణాలు ఉన్నాయి. ఇతర పండ్ల రసాల కంటే దానిమ్మ రసంలో ఎక్కువ యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇది కణాలను దెబ్బతినకుండా కాపాడుతుంది. క్యాన్సర్ రాకుండా ఉండాలంటే దానిమ్మపండు తినాలి. దానిమ్మ రసం క్యాన్సర్‌తో బాధపడేవారికి మేలు చేస్తుంది. ప్రోస్టేట్ క్యాన్సర్ కణాలను నిరోధించడానికి దానిమ్మ రసం తీసుకోవాలి. ఇది క్యాన్సర్ ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది. అల్జీమర్స్ వ్యాధి రాకుండా ఉండాలంటే దానిమ్మపండు తినాలి. దీని విత్తనాలు అల్జీమర్స్ వ్యాధి అభివృద్ధిని నిరోధిస్తాయి. ఇంకా జ్ఞాపకశక్తిని బలపరుస్తాయి. దానిమ్మ రసం పేగు మంటను తగ్గించడం ద్వారా జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది.. విరేచనాల సమస్య ఉంటే, దానిమ్మ రసం తీసుకోవద్దని నిపుణులు సూచిస్తున్నారు. కీళ్ల నొప్పులు, నొప్పి.. ఇతర రకాల ఆర్థరైటిస్‌లకు దానిమ్మ రసం ప్రయోజనకరంగా ఉంటుంది. దానిమ్మ రసం గుండె జబ్బులకు కూడా మేలు చేస్తుంది. రక్తపోటు రోగులకు కూడా దానిమ్మ రసం ప్రయోజనకరంగా ఉంటుంది. మధుమేహం ఉన్న వారు సైతం దానిమ్మ రసాన్ని తాగొచ్చు.. దానిమ్మ ఇన్సులిన్, రక్తంలో చక్కెరను తగ్గించడంలో సహాయపడుతుంది. దానిమ్మ పండులో విటమిన్ సి, బి ఉంటాయి. ఇందులో మెగ్నీషియం, పొటాషియం, ఫాస్పరస్, సెలీనియం, జింక్ పుష్కలంగా ఉన్నాయి. అయితే.. దానిమ్మ పండు తినడం వల్ల కలిగే ప్రయోజనాలతో పాటు, కొన్ని నష్టాలు కూడా ఉన్నాయి.

# అనసూయ భరద్వాజ్ పుట్టినరోజు సెలబ్రేషన్స్ ఫొటోలు










# ఓటీటీలోకి రాబోతున్న సుహాస్ 'ప్రసన్నవదనం'

యంగ్ హీరో సుహాస్ నటించిన తాజా చిత్రం 'ప్రసన్నవదనం'. ఈ సినిమాకు ప్రముఖ దర్శకుడు సుకుమార్ వద్ద అసిస్టెంట్‌గా పనిచేసిన అర్జున్ వైకే దర్శకత్వం వహించగా.. పాయల్ రాధాకృష్ణ, రాశీ సింగ్ హీరోయిన్లుగా నటించారు. లిటిల్ థాట్స్ సినిమాస్, అర్హ మీడియా బ్యానర్‌పై మణికంఠ ప్రసాద్ రెడ్డి సంయుక్తంగా ఈ సినిమాను నిర్మించారు. మే 03న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం క్రైమ్ థ్రిల్లర్‌గా ఆకట్టుకుంది. అయితే ఈ సినిమా వచ్చి 20 రోజులు కూడా కాకముందే ఓటీటీ లాక్ చేసుకుంది. ప్రముఖ తెలుగు ఓటీటీ వేదిక 'ఆహా'లో ఈనెల 24 నుంచి స్ట్రీమింగ్ కానున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. అయితే 'ఆహా' గోల్డ్' సబ్‌స్క్రిప్షన్ ఉన్నవారికి ఒకరోజు ముందుగానే అందుబాటులోకి రానున్నట్లు ప్రకటించింది. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. ప్రముఖ రేడియో కంపెనీలో ఆర్‌జేగా పని చేస్తుంటాడు సూర్య (సుహాస్). అయితే అనుకోకుండా సూర్య లైఫ్‌లో ఒక ప్రమాదం జరుగుతుంది. ఈ ప్రమాదం వలన సూర్య అమ్మానాన్నల్ని కోల్పోవడంతోపాటు.. ఫేస్ బ్లైండ్‌నెస్ (ప్రోసోపాగ్నోసియా) సమస్య బారిన పడతాడు. ప్రోసోపాగ్నోసియా వ్యాధి వచ్చిన వారు ఒక వ్యక్తికి సంబంధించి మొహం తప్ప అన్ని గుర్తుపడతారు. అయితే ఈ వ్యాధి ఉన్న సుహాస్ ముందు ఓ హత్య జరుగుతుంది. తనకున్న సమస్యతో ఆ హత్య ఎవరు చేశారో తెలుసుకోలేడు. కానీ, పోలీసులకి ఈ విషయం తెలిపేందుకు ప్రయత్నిస్తాడు. అయితే ఈ విషయం పోలీసులకు చేప్పే లోపే అతడిపై దాడి జరుగుతుంది. ఈ క్రమంలోనే సూర్య ఏం చేశాడు. మర్డర్ చేసిన వ్యక్తిని ఎలా గుర్తుపట్టాడు అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే.




# కేన్స్‌లో మెరిసిన రామ్ చరణ్ హీరోయిన్..

## హై-స్లిట్ గౌనులో ఆకట్టుకున్న కియారా అద్వానీ



ఫ్రాన్స్‌లో 77వ కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ అట్టహాసంగా జరుగుతోంది. ఈ వేడుకల్లో బాలీవుడ్‌కు చెందిన పలువురు స్టార్స్ సందడి చేస్తున్నారు. ప్రత్యేకంగా డిజైన్ చేసిన డ్రెస్‌లను ధరించి రెడ్ కార్పెట్‌పై హొయలు పోతున్నారు. ఇక టాలీవుడ్ స్టార్ రామ్ చరణ్ హీరోయిన్ కియారా అద్వానీ తొలిసారిగా కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. లోరియల్ ప్యారిస్ బ్రాండ్ అంబాసిడర్‌లలో ఒకరైన కియారా అద్వానీ కేన్స్‌లో వానిటీ ఫెయిర్ హోస్ట్ చేస్తున్న రెడ్ సీ ఫిల్మ్ ఫౌండేషన్ ఉమెన్ ఇన్ సినిమా గాలా డిన్నర్‌లో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించింది. ఈ సందర్భంగా ప్రబల్ గురుంగ్ డిజైన్ చేసిన హై-స్లిట్ గౌనులో మెరిసిపోయింది. సింపుల్ మేకప్, పెద్ద చెవిపోగులతో మరింత ఆకర్షణీయంగా కనిపించింది. అక్కడ ఫొటోషూట్‌కు సంబంధించిన చిన్న వీడియో క్లిప్‌ని కియారా తన ఇన్‌స్టా ఖాతాలో షేర్ చేసింది. ప్రస్తుతం ఈ వీడియో వైరల్ అవుతోంది.

# ఆ ఒక్క తప్పుతో సిబిల్ స్కోర్ ఫసక్.. తరచూ చూడడమే అతి పెద్ద నేరమా..?




మీకు అనుకూలమైన పరిస్థితులతో లోన్ కావాలన్నా లేదా అధిక క్రెడిట్ పరిమితి ఉన్న క్రెడిట్ కార్డ్ కావాలన్నా మీ దరఖాస్తును అలరించే ముందు రుణదాత మీ సిబిల్ స్కోర్‌ని తనిఖీ చేస్తారు. అధిక సిబిల్ స్కోర్ రుణదాత నుండి క్రెడిట్ సౌకర్యాన్ని పొందే అవకాశాలను పెంచుతుంది. ఇది మీ క్రెడిట్ యోగ్యతతో పాటు మీ క్రెడిట్ స్కోర్‌కు సంబంధించిన చరిత్రను చూపుతుంది. కానీ సిబిల్ స్కోర్ అంత ముఖ్యమైన అంశం అయినప్పటికీ దాని గురించి పెద్దగా అవగాహన ఉండదు. రుణదాతల నుంచి క్రెడిట్ సౌకర్యాలను కోరుకునే వ్యక్తులకు మంచి సిబిల్ స్కోర్‌ను రూపొందించడం చాలా ముఖ్యం. మీకు అనుకూలమైన పరిస్థితులతో లోన్ కావాలన్నా లేదా అధిక క్రెడిట్ పరిమితి ఉన్న క్రెడిట్ కార్డ్ కావాలన్నా మీ దరఖాస్తును అలరించే ముందు రుణదాత మీ సిబిల్ స్కోర్‌ని తనిఖీ చేస్తారు. అధిక సిబిల్ స్కోర్ రుణదాత నుండి క్రెడిట్ సౌకర్యాన్ని పొందే అవకాశాలను పెంచుతుంది. ఇది మీ క్రెడిట్ యోగ్యతతో పాటు మీ క్రెడిట్ స్కోర్‌కు సంబంధించిన చరిత్రను చూపుతుంది. కానీ సిబిల్ స్కోర్ అంత ముఖ్యమైన అంశం అయినప్పటికీ దాని గురించి పెద్దగా అవగాహన ఉండదు. వారు ఆరోగ్యకరమైన స్కోర్‌ను ఎలా సృష్టించగలరో? వారి సిబిల్ స్కోర్‌ను ఏ అంశాలు తీవ్రంగా ప్రభావితం చేస్తాయో చాలా మందికి తెలియదు. అయితే సిబిల్ స్కోర్ గురించి ఉన్న అనేక అపోహలు గురించి తెలుసుకుందాం.

**జీరో క్రెడిట్**

జీరో క్రెడిట్ అంటే మీరు ఏ ఆర్థిక సంస్థ నుండి డబ్బు తీసుకోకపోవడం. క్రెడిట్ చరిత్ర లేకుండా రుణదాతలు మీ క్రెడిట్ యోగ్యత గురించి ఒక ఆలోచన పొందడానికి మార్గం లేదు. ఇది రుణాలు లేదా క్రెడిట్ కార్డ్‌లకు ఆమోదం పొందడం కష్టతరం చేస్తుంది. అధిక ఆదాయం ఆదాయాన్ని రుణదాతలు పరిగణించే అంశం అయినప్పటికీ మీ క్రెడిట్ స్కోర్ మీ క్రెడిట్ చరిత్రపై ఆధారపడి ఉంటుంది. మీరు ఎంత డబ్బు సంపాదిస్తారు. అయితే స్థిరమైన ఆదాయం క్రెడిట్ కోనం ఆమోదం పొందే అవకాశాలను మెరుగుపరుస్తుంది. మీకు క్రెడిట్ స్కోర్ లేనట్లయితే అధిక ఆదాయం కూడా మీకు సహాయపడుతుంది.

## అమ్మకాల్లో దూసుకుపోతున్న క్రెటా..!




నేటి కాలంలో చాలా మంది ఎస్ యూవీ కార్లను కోరుకుంటున్నారు. అయితే ఇది సాధ్యం కాని తరుణంలో కాంపాక్ట్ ఎస్ యూవీని కొనుగోలు చేస్తున్నారు. దీంతో కొన్ని కంపెనీలు ప్రత్యేకంగా కాంపాక్ట్ ఎస్ యూవీని మార్కెట్లోకి తీసుకొస్తున్నాయి. ఈ నేపథ్యంలో హ్యుందాయ్ కంపెనీ నుంచి రిలీజ్ అయినా %జతీమ్ఖు% బెస్ట్ కాంపాక్ట్ ఎస్ యూవీగా పేరు తెచ్చుకుంది. ఈ కారు ఫీచర్స్ ఆకట్టుకోవడంతో ఎక్కువగా అమ్మకాలు జరుపుకుంటోంది. మారుతి నుంచి రిలీజ్ అయిన గ్రాండ్ విటారాకు గట్టి పోటీనిస్తున్న ఈ కారు ప్రత్యేకతలు ఏంటో తెలుసుకుందాం..భారత మార్కెట్లో హ్యుందాయ్ కంపెనీ దూసుకెళ్తోంది. ఈ కంపెనీ నుంచి రిలీజ్ అయిన చాలా కార్లు ఇప్పటికే ఆకట్టుకున్నాయి. తాజాగా కాంపాక్ట్ ఎస్ యూవీ కారు విపరీతంగా ఆకట్టుకుంటోంది. హ్యుందాయ్ క్రెటా 1.5 లీటర్ పెట్రోల్ ఇంజిన్ ను కలిగి ఉంది. ఇది 113 బీహెచ్ పీ పవర్ తో పాటు 114 ఎన్ ఎం టార్క్ ను ఉత్పత్తి చేస్తుంది. ఇందులో మరో ఇంజిన్ 1.5 లీటర్ టర్బో ఇంజిన్ తో పాటు 158 బీహెచ్ పీ పవర్ 253 ఎన్ ఎం టార్క్ ని ఉత్పత్తి చేస్తుంది. హ్యుందాయ్ క్రెటా 6 స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్ మిసన్ తో పాటు టర్బో ఇంజిన్ 7 స్పీడ్ ఆటోమేటిక్ ట్రాన్స్ మిషన్ తో పనిచ్చేంది. అయితే పట్టణాలు, నగరాల్లో ని వారుక్రెటా కొనుగోలు చేయాలనుకుంటే నేచురల్ ఆస్పిరేటేడ్ పెట్రోల్ ఇంజిన్ ను కలిగిన కారును కొనుగోలుచేయొచ్చు. అయితే హైవేలపై వెళ్లే వారు టర్బో ఇంజిన్ ను కొనుగోలు చేయొచ్చు. అలాగే ఇందులో ఎన్ లైన్ వంటి ప్రత్యేకమైన లైన ప్ వంటి ఫీచర్లు ఉన్నాయి. ఇదే కాకుండా లో బడ్జెట్ లో కారు కొనాలనుకునేవారు క్రెటా డ్రైవింగ్ మంచి అనుభవం పొందుతుంది. అలాగే ఇందులో సేఫ్టీ ఫీచర్లు ఎక్కువగా ఉ న్నాయి. ఇందులో 360 డిగ్రీ కెమెరా, అడాస్ లెవల్ 2 వంటి ఫీచర్లు అమర్చారు.

## మహీంద్రా రూ.37,000 కోట్ల పెట్టుబడులు....!

Mahindra
Mahindra & Mahindra Ltd

మహీంద్రా గ్రూప్ తన వాహన విభాగంలో వచ్చే మూడేళ్లలో రూ.37,000 కోట్ల పెట్టుబడులు పెట్టబోతున్నట్లు ప్రకటించింది.2030 కల్లా మరో 23 కొత్త వాహనాలను విపణిలోకి తీసుకురావాలని ప్రణాళిక సిద్ధం చేసుకుంటోంది. కొత్త ఐసీఈ (ఇంటర్నల్ కంబషన్ ఇంజిన్) ఎస్‌యూవీలు, బీఈవీలు (బ్యాటరీ విద్యుత్ వాహనాలు), తేలికపాటి వాణిజ్య వాహనాల ఆవిష్కరణకు. ఈ పెట్టుబడులు పెట్టబోతోంది. 23 కొత్త వాహనాల్లో 9 ఐసీఈ ఎస్‌యూవీలు, 7 బీఈవీలు, 7 తేలికపాటి వాణిజ్య వాహనాలు ఉంటాయని సమాచారం. విస్తరణ ప్రణాళికల్లో భాగంగా తయారీ సామర్థ్యాన్ని మెరుగుపర్చడం, హైబ్రిడ్ వాహనాల ఆవిష్కరణతో పాటు భవిష్యత్ ధోరణులకు అనుగుణంగా మారడంపై కంపెనీ దృష్టి సారిస్తోంది. భారత కొత్త ఈవీ విధానాన్ని సంస్థ స్వాగతించింది.మహీంద్రా అండ్ మహీంద్రా (ఎం అండ్ ఎం), గత ఆర్థిక సంవత్సరం మార్చి త్రైమాసికంలో రూ.2,754 కోట్ల ఏకీకృత నికర లాభాన్ని నమోదు చేసింది.

# లంకాపేతో ఫోన్‌పే ఒప్పందం.....

పొరుగు దేశమైన శ్రీలంకలో యూపీఐ పేమెంట్లను ప్రోత్సహించడం కోసం లంకాపేకు తమ సహకారాన్ని అందిస్తున్నట్లు ఫోన్‌పే ప్రకటించింది. లంకా క్యూఆర్ మర్చంట్ పాయింట్లు అన్నింటిలోనూ ఇకపై యూపీఐ పేమెంట్లను అంగీకారం లభిస్తుందని కొలంబోలో జరిగిన కార్యక్రమంలో తెలిపింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీలంకలోని భారత హైకమిషనర్ సంతోష్ ఝా మాట్లాడుతూ... భారత్, శ్రీలంకల మధ్య సంబంధాన్ని మెరుగు పర్చడంలో ఈ ఫిన్‌టెక్ అనుసంధానం కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ఈసమావేశంలో శ్రీలంక సెంట్రల్ బ్యాంక్ గవర్నర్ డాక్టర్ నందలాల్ వీరసింఘే ప్రసంగిస్తూ..
ఈ పరస్పర సహకార సామర్థ్యం వల్ల కొత్త అవకాశాలు అందరికీ అందుబాటులో వస్తాయని, దీని వల్ల పోటీతత్వం పెరిగి శ్రీలంక వ్యాపారులకు ప్రయోజనాలు కలుగుతాయని వివరించారు. లంకాపే సీఈఓ ఛన్నా డి సిల్వా మాట్లాడుతూ.. శ్రీలంకలో డిజిటల్ పేమెంట్ల భవిష్యత్తు, శ్రీలంకలో వ్యాపారాలకు అవకాశాలు అనే అంశంపై ఆలోచింపజేసే ప్యానెల్ చర్చను నిర్వహించారు. దీనిలో భాగంగా స్థానిక వ్యాపారాలకు ఉన్న అవకాశాలు, అలాగే అభివృద్ధి మార్గాలపై చర్చించారు.




## సిట్రియోన్ సీ-3 కారుపై అద్భుత ఆఫర్..
## కేవలం రూ.7 లక్షలకే మీ సొంతం




తాజాగా సిట్రియోన్ కంపెనీ తన సీ3 కారు వేరియంట్‌పై ప్రత్యేక ఆఫర్లను ప్రకటించింది.
ఈ కారు ముఖ్యంగా పట్టణ ప్రాంత ప్రజలకు అనువుగా ఉ ంటుందని టెక్ నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో సిట్రియోన్ సీ-3 కారుపై ఇచ్చే ఆఫర్లతో పాటు ఫీచర్ల గురించి ఓ సారి తెలుసుకుందాం. సొంత కారు అనేది ప్రతి మధ్యతరగతి ఉద్యోగి కల. ముఖ్యంగా కుటుంబం మొత్తం బయటకు వెళ్లడానికి సొంత కారు ఉంటే ఆ దర్జానే వేరు. ఈ నేపథ్యంలో మార్కెట్‌లో ఉన్న అన్ని కంపెనీలు బడ్జెట్ కార్లను రిలీజ్ చేస్తూ అందరినీ ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నాయి.

## నష్టాల నుంచి లాభాలతో ముగిసిన స్టాక్స్..



దేశీయ ఈక్విటీ మార్కెట్లు శుక్రవారం ప్రారంభ నష్టాల నుంచి ట్రేడింగ్ ముగిసే సమయానికి కోలుకుని లాభాలతో ముగిశాయి. ఆటో, మెటల్ స్టాక్స్ కు కొనుగోళ్ల మద్దతు లభించింది. విదేశీ ఇన్వెస్టర్లు అమ్మకాలకు దిగినా, దేశీయ మదుపర్లు స్థిరంగా కొనుగోళ్లకు ప్రాధాన్యం ఇచ్చారు. ఫలితంగా బీఎస్ఈ ఇండెక్స్ సెన్సెక్స్ 253 పాయింట్ల లబ్ధితో 73,917 పాయింట్ల వద్ద ముగిస్తే, ఎన్ఎస్ఈ సూచీ నిఫ్టీ 62 పాయింట్లు పుంజుకుని 22,466 పాయింట్ల వద్ద స్థిర పడింది. ఈ వారంలో 13 సెక్టోరల్ ఇండెక్సుల్లో 12 ఇండెక్స్‌లు 0.5-6.6 శాతం మధ్య పుంజుకున్నాయి. ఫిబ్రవరి రెండో తేదీతో ముగిసిన వారం తర్వాత ఇండెక్స్‌లు లాభాలతో ముగియడం ఇదే తొలిసారి. బీఎస్ఈ ఇండెక్స్ సెన్సెక్స్‌లో మహీంద్రా అండ్ మహీంద్రా ఆరు శాతం పుంజుకోగా, జేఎస్ డబ్ల్యూ స్టీల్, ఆల్ట్రా టెక్ సిమెంట్, కోటక్ మహీంద్రా బ్యాంక్, ఐటీసీ, మారుతి సుజుకి స్టాక్స్ ప్రధానంగా లాభాల్లో ముగిశాయి. మరోవైపు టీసీఎస్, హెచ్‌సీఎల్ టెక్, నెస్లే, విప్రో నష్టాలతో స్థిర పడ్డాయి. అమెరికా ఫెడ్ రిజర్వ్ ఆధారిత ఐటీ స్టాక్స్ నష్టంతో నిఫ్టీ ఐటీ ఇండెక్స్ 0.85 శాతం నష్టంతో ముగిసింది. ఫిబ్రవరి రెండో తేదీతో ముగిసిన వారం తర్వాత ఇండెక్స్‌లు లాభాలతో ముగియడం ఇదే తొలిసారి.

## స్టాక్ మార్కెట్ బ్రోకర్ల కంటే ప్రభుత్వం ఎక్కువ సంపాదిస్తోంది



కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఇటీవల ముంబైలో బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బిఎస్ఇ) నిర్వహించిన 'వికాసిత్ భారత్ 2047-విజన్ ఫర్ ఇండియన్ ఫైనాన్షియల్ మార్కెట్స్' కార్యక్రమంలో పాల్గొన్నారు.భారత ఆర్థిక మార్కెట్లకు గణనీయమైన సహకారం అందించినందుకు బిఎస్ఇలో ప్రశంసిస్తూ సీతారామన్ తన ముఖ్య ప్రసంగంలో.. ప్రపంచ అనిశ్చితుల మధ్య అంచనాలను అధిగమించి, వారి అద్భుతమైన పనితీరును గుర్తించారు. ముంబైకి చెందిన స్టాక్ బ్రోకర్లతో సహా చాలా మంది హాజరైన ఈ కార్యక్రమంలో ఆమె ప్రేక్షకుల నుండి ప్రశ్నలను కూడా తీసుకుంది. సెషన్ మధ్య, స్టాక్ మార్కెట్ బ్రోకర్లలో ఒకరు ఎఫ్ఎం నిర్మలా సీతారామన్కు అడిగిన ప్రశ్న ఇంటర్నెట్లో వైరల్ అయ్యింది. స్టాక్ బ్రోకర్ బ్రోకర్లపై ప్రభుత్వం విధించిన పన్నుల సంఖ్యపై ఆర్థిక మంత్రిని అడిగారు. భారత ప్రభుత్వం స్టాక్ బ్రోకర్లపై విధించిన అధిక పన్నులపై ఆయన అడిగిన ప్రశ్న ఈ కార్యక్రమానికి హాజరైన ప్రేక్షకులతో బాగా ప్రతిధ్వనించింది. బ్రోకర్ ఆర్థిక మంత్రిని అడిగిన ప్రశ్నలో., 'మేము రిటైల్ పెట్టుబడిదారుల కోసం వ్యాపారం చేస్తున్నప్పుడు, మేము వస్తువులు, సేవల పన్ను (జిఎస్టి), సెంట్రల్ గూడ్స్ అండ్ సర్వీసెస్ టాక్స్ (సిజిఎస్టి), సెక్యూరిటీస్ లావాదేవీ పన్ను (ఎస్టిటి), ఇంటిగ్రేటెడ్ గూడ్స్ అండ్ సర్వీసెస్ టాక్స్ (ఐజిఎస్టి) స్టాంప్ డ్యూటీ, లాంగ్-టర్మ్ క్యాపిటల్ గెయిన్స్ (ఎల్టిసిజి) పన్నుతో సహా అనేక పన్నులను కడుతున్నాము. కాబట్టి, నేడు భారత ప్రభుత్వం బ్రోకర్ కంటే ఎక్కువ సంపాదిస్తోంది 'అని అన్నారు. 'నేను ప్రతిదీ పెట్టుబడి పెడుతున్నాను, చాలా రిస్క్ తీసుకుంటున్నాను. భారత ప్రభుత్వం నా లాభాలన్నింటినీ తీసుకుంటోంది. నేను నా ఫైనాన్స్, రిస్క్, సిబ్బంది ఇలా ప్రతిదానితో పనిచేసే భాగస్వామిని అని ఆయన అన్నారు. అలాగే ఆర్థిక మంత్రి సీతారామన్ కు అడిగిన ఈ రెండవ ప్రశ్నలో.. బ్రోకర్ ముంబైలో ఆస్తి కొనుగోలు చేసేటప్పుడు ఒక సామాన్యుడి కష్టాలను లేవనెత్తారు. ప్రభుత్వం ఇల్లు కొనుగోలు నుండి నగదు భాగాన్ని తొలగించింది. ప్రస్తుత కాలంలో, ముంబైలో ఇల్లు కొనడం ఒక పీడకల. ఎందుకంటే నేను పన్ను చెల్లిస్తున్నాను, నా దగ్గర తెల్ల డబ్బు ఉంది.

# అప్పటి నుంచి చందు పవిత్రతో వివాహేతర సంబంధం పెట్టుకున్నాడు: శిల్ప



హైదరాబాద్: గత ఐదు సంవత్సరాల నుంచి పవిత్రతో తన భర్త చందు వివాహేదర సంబంధం కొనసాగిస్తున్నారని ఆయన భార్య శిల్ప తెలిపారు. బుల్లితెర నటుడు చందు ఆత్మహత్యపై భార్య శిల్ప స్పందించారు. త్రినయిని సీరియల్ ప్రాజెక్ట వచ్చినప్పటి నుంచి వారి మధ్య అక్రమ సంబంధం ఉందని, ఆమె మాయలో పడి తనని పట్టించుకోలేదని, తన కుటుంబాన్ని కూడా వదిలేశాడని ఆమె పేర్కొన్నారు. ఆయన తన వెంటపడి ప్రేమపెళ్లి చేసుకున్నాడని, ప్రస్తుతం మాకు ఇద్దరు పిల్లల ఉన్నారని తెలియజేశారు. వివాహం తరువాత అక్రమ సంబంధాలనేవి కుటుంబ వ్యవస్థను చిన్నాభిన్నం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం తన పరిస్థితి కూడా అలాగే ఉందని శిల్ప వివరించారు. పవిత్ర హఠాన్మరణంతో చందు తీవ్ర ఒత్తిడికి గురయ్యాడని, ఇటీవల కత్తితో కోసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని, పవిత్ర దగ్గరకు వస్తున్నానని ఆయన తన ఇన్స్టాగ్రామ్‌లో సందేశం పెట్టారన్నారు. వెంటనే ఆయనకు ఫోన్ చేశానని లిఫ్ట్ చేయలేదని, దీంతో తనకు తెలిసిన వారిని చందు ఫ్లాట్‌కు పంపించానని చెప్పారు. అప్పుడు ఆయన ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్టు తెలిసిందన్నారు. తనకు, తన బిడ్డకు న్యాయం చేయాలని ఆమె వేడుకున్నారు. పవిత్రతో కలిసి చందు ఓ ప్రాజెక్టు విషయంలో బెంగళూరు వెళ్లి హైదరాబాద్‌కు వస్తుండగా రోడ్డు ప్రమాదం జరిగింది. రోడ్డు ప్రమాదంలో చంద్రు తీవ్రంగా గాయపడ్డాడు. రక్తపు మడుగులో చందు కనిపించడంతో పవిత్ర అక్కడికక్కడే కుప్పకూలిపోయింది. వెంటనే ఆమెను ఆస్పత్రికి తరలించారు. గుండెపోటుతో చనిపోయిందని వైద్యులు వెల్లడించిన విషయాన్ని చందు మీడియాకు తెలిపారు. చందు ఆత్మహత్య చేసుకోవడమనేది సంచలనం సృష్టించింది.

# ఔరంగజేబు ఆత్మ కాంగ్రెస్‌లో చొరబడింది: యోగి ఆదిత్యనాథ్



లక్నో: వారసత్వ పన్నును ప్రవేశపెట్టాలన్న కాంగ్రెస్ ఆలోచనపై ఉత్తర్ ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ శనివారం విమర్శలు గుప్పించారు. మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు ఆత్మ కాంగ్రెస్ పార్టీలో చొరబడినట్లు ఉందని ఆయన వ్యాఖ్యానించారు. నాసిక్ జిల్లాలోని మాలెగావ్ పట్టణంలో శనివారం ఒక ఎన్నికల ప్రచార సభలో యోగి ప్రసంగిస్తూ తమ పార్టీ కేవలం అధికారం కోసమే ఎన్నికల్లో పోటీ చేయడం లేదని, దేశాభివృద్ధే తమ పార్టీ లక్ష్యమని చెప్పారు. ప్రధానిగా మరోసారి నరేంద్ర మోడీ బాధ్యతలు చేపట్టడం నిస్సందేహమని, బిజెపి, ఎన్‌డిఎ మిత్రపక్షాలు దేశానికి భద్రతను సమకూరుస్తాయని ఆయన ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీకి, ఇండియా కూటమికి నాయకుడు కాని, విధానం కార్దార్శనికత కాని లేవని, కాంగ్రెస్ మ్యానిఫెస్టో ముస్లిం లీగ్ మ్యానిఫెస్టోలా ఉందని యోగి ఆరోపించారు. ఎస్‌సి, ఎస్‌టిల రిజర్వేషన్లను ముస్లింలకు ధారాదత్తం చేయాలని కాంగ్రెస్ భావిస్తోందని కూడా ఆయన ఆరోపించారు. ఔరంగజేబు విధించిన జిజియా తరహాలో ఉందని, ఔరంగజేబు ఆత్మ కాంగ్రెస్‌లో చొరబడిందని యోగి విమర్శించారు. కాంగ్రెస్, ఇండియా కూటమికి ఎన్నికల్లో గెలవడం దేశాన్ని లూటీ చేయడానికి ఒక మార్గమని ఆయన ఆరోపించారు. బిజెపికి మాత్రం ప్రపంచంలో బలమైన శక్తిగా భారత్‌ను తయారుచేయడమేనని ఆయన తెలిపారు. 2014 తర్వాత నుంచి ప్రపంచంలో భారత్ ప్రతిష్ట పెరిగిందని ఆయన చెప్పారు. 2014కి ముందు దేశ సరిహద్దులు అభద్రతతతో, ఉగ్రవాదుల చొరబాట్లు, పేలుళ్లతో దద్దరిల్లేవని యోగి చెప్పారు. 2014కి ముందు దేశంలో ప్రతి హిందు పండుగ ముందు అల్లర్లు జరగడం సర్వసాధారణంగా ఉండేదని కూడా ఆయన వ్యాఖ్యానించారు. అయోధ్యలో రామాలయ నిర్మాణం 140 కోట్ల భారత ప్రజల మనోభావాలకు ప్రతిరూపమని ఆయన తెలిపారు. ప్రతిపక్ష కూటమి అధికారంలోకి రాకుండా శ్రీరాముడే చూసుకుంటాడని ఆయన ధీమా వ్యక్తం చేశారు. పాకిస్తాన్‌కు అనుకూలంగా మాట్లాడేవారంతా ఆ దేశానికి వెళ్లిపోయి ఆ దేశంలో భిక్షాటన చేసుకోవాలని యోగి పిలుపునిచ్చారు. ఆ దేశాన్ని కీర్తించే వారికి భారత్‌లో చోటు లేదని ఆయన స్పష్టం చేశారు. భారత్‌లో తింటూ పాకిస్తాన్ భజన చేసేవారికి ఈ దేశంలో స్థానం లేదని ఆయన చెప్పారు. పాకిస్తాన్ మొత్తం జనాభా 25 కోట్లు అయితే మోడీ గత పదేళ్లలో భారత్‌లోని 25 కోట్ల మందిని పేదరికం ఉంచి బయటకు తెచ్చారని యోగి చెప్పారు. మౌలికర్యాలకు సంబంధించి మోడీ నాయకత్వంలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ విస్తారమైన హైవేలను నిర్మించారని ఆయన తెలిపారు.

# మోడీ సర్కారుపై సచిన్ ఫైర్



న్యూఢిల్లీ: కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కక్షసాధింపు రాజకీయాలకు దిగుతోంది. విపక్ష రహిత భారతదేశానికి తెరతీస్తోందని కాంగ్రెస్ నేత సచిన్ పైలట్ విమర్శించారు. ఒడిశాలో శనివారం ఆయన బాలాసోర్ లోక్‌సభ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి , కేంద్ర మాజీ మంత్రి శ్రీకాంత్ జెనాకు మద్దతుగా ప్రచారసభలో మాట్లాడారు. తనపై విమర్శలను ప్రధాని మోడీ సహించలేకపోతున్నారని, ఈ క్రమంలోనే వరుసగా విపక్ష నేతలను జైళ్లకు పంపిస్తున్నారని విమర్శించారు. దేశంలో నిత్యావసర సరుకుల ధరల తగ్గింపులో, ఇంధన, వంటగ్యాసు ధరల నియంత్రణలో మోడీ ప్రభుత్వం విఫలం అయిందని సచిన్ పేర్కొన్నారు. కేంద్రంలోని ప్రభుత్వాన్ని మార్చివేయాలని ప్రజలు ఇప్పటికే ఓ నిర్ణయానికి వచ్చారని, అచ్చేదిన్ బాసలతో అధికారంలోకి వచ్చిన పార్టీ చతికిలపడిందని, ఇక ప్రజలు ఈ పార్టీని నమ్మే పరిస్థితి లేదని స్పష్టం చేశారు. ప్రజలు కేంద్రంలోని పార్టీని మార్చివేయాలని చూస్తున్నారు. ఇక బిజెపి ప్రతిఫక్ష రహిత దేశాన్ని ఆశిస్తోందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ బ్యాంకు ఖాతాలను కేంద్రం స్తంభింపచేశారని, ఇద్దరు సిఎంలను జైళ్లకు పంపించారని పైలట్ పేర్కొన్నారు. నిరంకుశ పోకడలతో ప్రధాన రాజ్యాంగ వ్యవస్థల ప్రతిష్ట అంతా గంగపాలయిందని తెలిపారు. న్యాయవ్యవస్థ, ఎన్నికల సంఘం, మీడియాలను మరింతగా బలహీనపర్చేందుకు ప్రజాస్వామ్యం పెనుముప్పులో పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటివరకూ జరిగిన ఎన్నికల దశల సరళిని పరిశీలిస్తే పలు రాష్ట్రాలలో బిజెపి వెనుకబడిందని, ఉత్తరాదిలో చివరికి అధికారంలో ఉన్న రాజస్థాన్‌లో కూడా బిజెపికి ఎదురుదెబ్బలు తప్పవని రాజస్థాన్‌కు చెందిన ఈ నేత విశ్లేషించారు. కేంద్రంలోని బిజెపి తీరు తెన్నులు దారుణంగా ఉండగా , ఇక్కడ ఒడిశాలో బిజెడి ప్రభుత్వం అసమర్థత, మితిమీరిన అవినీతితో సాగుతోందని సచిన్ పైలట్ తెలిపారు. ఏది ఏమైనా పేర్లకు తగ్గట్లుగా బిజెపి, బిజెడిలు ఒక్కటే అని, ఈ పార్టీలకు ఉమ్మడి ప్రయోజనాలు మిక్కుటం అని, ఈ విషయం గతంలో వీరి చర్యలు కదలికలతోనే తేలిపోయిందన్నారు.

# ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురి దారుణ హత్య



ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం సరాన్‌గఢ్ బిలాయ్‌గఢ్ జిల్లాలోని సలీహా పోలీస్ స్టేషన్ పరిధి లోని తార్గావ్ గ్రామంలో శనివారం ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురి మృతదేహాలు పడి ఉన్నాయి. మృతులందరి ఒంటిపై గొడ్డలి వేట్లు ఉన్నాయి. అదే గ్రామానికి చెందిన ఓ వ్యకి ఆ ఇంటి పక్కనే చెట్టుకు ఉరేసుకుని చనిపోయాడు. వివరాల్లోకి వెళ్తే తార్గావ్ గ్రామం లోని ఓ ఇంట్లో హేమ్‌లాల్ సాహు (55) అనే వ్యక్తి , తన భార్య జగ్మోతి సాహు (50) , వారి కుమార్తెలు మమతా సాహు (35), మీరా సాహు (30), వారి మనుమడు ఆయుష్ (5) , మరికొందరు కుటుంబ సభ్యులతో కలిసి నివాసం ఉంటున్నాడు. ఈ నేపథ్యంలో శనివారం వీరంతా విగతజీవులుగా పడి ఉండడం మిస్టరీగా మారింది. వారింటికి సమీపాన మనోజ్‌సాహు అనే వ్యక్తి చెట్టుకు ఉరివేసుకున్నాడు.

# అందుకే నేను పోటీ చేయడం లేదు: ప్రియాంక గాంధీ



న్యూఢిల్లీ: ప్రస్తుత లోక్‌సభ ఎన్నికలలో తాను పోటీ చేయకపోవడానికి గల కారణాన్ని ఎఐసిసి ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా వెల్లడించారు. దేశవ్యాప్తంగా పార్టీ తరఫున ప్రచారం చేయడంపై దృష్టిని నిమగ్నం చేయాలన్న ఉద్దేశంతోనే తాను లోక్‌సభ ఎన్నికలకు దూరంగా ఉన్నానని ఒక జాతీయ న్యూస్ చానల్‌కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆమె తెలిపారు. తాను, రాహుల్ గాంధీ ఇద్దరం ఎన్నికల్లో పోటీ చేయడం వల్ల బిజెపికి ప్రయోజనం చేకూరుతుందని ఆమె అభిప్రాయపడ్డారు. గత 15 రోజులుగా తాను రాయ్‌బరేలిలో ప్రచారం చేస్తున్నానని, రాయబరేలితో గాంధీ కుటుంబానికి చిరకాల బంధం ఉందని ఆమె తెలిపారు. దీంతో తాము ఇక్కడకు వచ్చి వారిని కలసి వారితో మాట్లాడతామని ప్రజలు కూడా ఆశిస్తారని, రిమోట్ కంట్రోల్‌తో ఎన్నికలను గెలవవడం సాధ్యం కాదని ప్రియాంక వ్యాఖ్యానించారు. కేరళలోని వయనాడ్‌తోపాటు ఉత్తర్ ప్రదేశ్‌లోని రాయ్‌బరేలి నుంచి రాహుల్ గాంధీ ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. తన తల్లి సోనియా గాంధీ ప్రాతినిధ్యం వహించిన రాయ్‌బరేలి కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా కొనసాగుతోంది. ఈ ఏడాది పారంభంలో రాయ్‌బరేలి నుంచి ఇక లోక్‌సభకు పోటీ చేయనని ప్రకటించిన సోనియా గాంధీ రాజస్థాన్ నుంచి రాజ్యసభ సభ్యురాలిగా ఎన్నికయ్యారు. తాను, రాహుల్ గాంధీ ఇద్దరూ పోటీ చేస్తే తామిద్దరం ఆయా నియోజకవర్గాలకు ప్రచారం కోసం కనీసం చెరో 15 రోజులు కేటాయించాల్సి ఉంటుందని ప్రియాంక తెలిపారు. ఈ కారణంగానే తమలో ఒకరు దేశమంతటా ప్రచారం చేస్తే బాగుంటుందని భావించామని ఆమె వివరించారు. భవిష్యత్తులో ఎన్నికల్లో పోటీ చేస్తారా అన్న ప్రశ్నకు ఆమె సూటిగా సమాధానం ఇవ్వలేదు. పార్లమెంట్ సభ్యురాలిని కావాలని లేదా ఎన్నికల్లో పోటీ చేయాలని నేను ఏనాడూ ఆలోచించలేదు. నాకు ఏ బాధ్యత అప్పగించినా పార్టీ కోసం పనిచేయాలని భావించాను. నేను ఎన్నికల్లో పోటీ చేయాల్సిన అవసరం ఉందని ప్రజలు భఋవిస్తే అప్పుడు పోటీ చేస్తాను అని ఆమె జవాబిచ్చారు. ఓడిపోతానన్న భయంతోనే ప్రియాంక గాంధీ ఎన్నికల్లో పోటీ చేయడం లేదంటూ బిజెపి చేస్తున్న ఆరోపణ గురించి ప్రశ్నించగా బిజెపి వ్యూహంతో తమ పార్టీ నడవడం లేదని ప్రియాంక వ్యాఖ్యానించారు. 2019 ఎన్నికల్లో ఓటమి పాలైన అమేథీ నుంచి రాహుల్ గాంధీ పారిపోయారంటూ ప్రధాని నరేంద్ర మోడీ చేసిన ఆరోపణ గురించి ప్రశ్నించగా అమేథీ, రాయ్‌బరేలి స్థానాలను కాంగ్రెస్ పార్టీ ఎన్నడూ వదులుకోదని ఆమె చెప్పారు. ఈ రెండు నియోజకవర్గాలతో కాంగ్రెస్ అనుబంధం చాలా భిన్నమైందని ఆమె పేర్కొన్నారు. ప్రధాని మోడీ గుజరాత్‌లోని వడోర నుంచి ఎందుకు పోటీ చేయడం లేదని ప్రియాంక ప్రశ్నించారు. ప్రధాని మోడీ భయపడుతున్నారా?2014 తర్వాత ఆయన ఎందుకు వడోదర నుంచి పోటీ చేయలేదు? గుజరాత్ నుంచి ఆయన పారిపోయారా? అని ప్రియాంక నిలదీశారు.

# ప్రజలను రెచ్చగొట్టడం మోడీకి అలవాటు: ఖర్గే



న్యూఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోడీ తన ఎన్నికల ప్రసంగాల ద్వారా ప్రజలను రెచ్చగొడుతూ సమాజాన్ని చీలుస్తున్నారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఆరోపించారు. ఇండియా కూటమిలో భాగస్వాములైన ఎన్‌సిపి అధ్యక్షుడు శరద్ పవార్, శివసేన(యుబిటి) అధ్యక్షుడు ఉద్ధవ్ థాక్రే తదితరులతో కలసి శనివారం నాడిక్కడ ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గతంలో ఏ ప్రధాన మంత్రి ఈ విధంగా ప్రజలను రెచ్చగొట్టే విధంగా ప్రసంగించలేదని చెప్పారు. ప్రజాస్వామ్యం గురించి పదేపదే మోడీ మాట్లాడుతారని, కాని ప్రజాస్వామ్య సిద్ధాంతాలను మాత్రం పాటించరని ఖర్గే విమర్శించారు. ఇండియా కూటమి అధికారంలోకి వస్తే అయోధ్యంలో రామాలయాన్ని బుల్‌డోజర్లతో కాంగ్రెస్ కూల్చివేస్తుందని, 370వ అధికరణను పునరుద్ధరిస్తుందని ప్రధాని మోడీ చేసిన ప్రకటనను ప్రస్తావిస్తూ తాము ఎవరిపైనా ఇప్పటివరకు బుల్‌డోజర్‌ను ఉపయోగించలేదని ఖర్గే చెప్పారు. కాంగ్రెస్ ఎన్నడూ చేయని పనుల గురించి, ఆచరణలో సాధ్యం కాని విషయాల గురించి అసత్యాలు చెబుతూ ప్రజలను రెచ్చగొట్టడం మోడీకి అలవాటుగా మారిందని ఆయన చెప్పారు. 370వ అధికరణపై కాంగ్రెస్ వైఖరి గురించి విలేకరులు ప్రశ్నించగా తాను మోడీకి సమాధానం చెప్పాల్సిన అవసరం లేదని, తమ మ్యానిఫెస్టోలో చేసిన వగ్దానాన్ని అమలు చేస్తామని ఆయన చెప్పారు. మోడీ ఎక్కడకు వెళ్లినా సమాజంలో చీలికలు తేవడానికి ప్రయత్నించే విధంగా ప్రసంగిస్తారని ఖర్గే ఆరోపించారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోను ముస్లిం లీగ్ మ్యానిఫెస్టోగా అభివర్ణించిన మోడీ ఇప్పుడు మావోయిస్టు మ్యానిఫెస్టో అంటున్నారని ఖర్గే అన్నారు. ఇండియా కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రస్తుత జిఎస్‌టి స్థానంలో సింగిల్ రేట్ జిఎస్‌టిని అమలు చేస్తుందని ఖర్గే తెలిపారు. ఆహార భద్రతా చట్టాన్ని తాము ప్రవేశపెడితే ఉచిత రేషన్ పరఫరా చేస్తూ అంతా తన ఘనతేనని మోడీ చెప్పుకుంటున్నారని ఆయన ఆరోపించారు. మమతా బెనర్జీతో పొత్తు విషయాన్ని కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయిస్తుందని, తమ పార్టీ పశ్చిమ బెంగాల్ పిసిసి అధ్యక్షుడు అధిర్ రంజన్ చౌదరి కాదని ఖర్గే స్పష్టం చేశారు. మమతా బెనర్జీపై తనకు నమ్మకం లేదని, ఆమె బిజెపి పట్ల మొగ్గు చూపవచ్చని అధిర్ రంజన్ చౌదరి చేసిన వ్యాఖ్యలపై విలేకరులు ప్రశ్నించగా ఇండియా కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేస్తే తాను వెలుపలి నుంచి మద్దతిస్తానని మాత్రమే మమతా బెనర్జీ అన్నారని ఖర్గే గుర్తు చేశారు. గతంలో కూడా అటువంటివి జరిగాయని, కాంగ్రెస్ నేతృత్వంలో ఏర్పడిన యుపిఎ ప్రభుత్వానికి కమ్యూనిస్టులు వెలుపలి నుంచి మద్దతు ఇచ్చారని ఖర్గే గుర్తు చేశారు. అధిర్ రంజన్ వ్యాఖ్యలకు సంబంధించి ఏ విషయంపైనైనా తుది నిర్ణయం తీసుకోవలసింది పార్టీ అధిష్టానమేనని, ఆ నిర్ణయాలను పాటించని వారు ఎవరైనా బయటకు వెళ్లక తప్పదని ఖర్గే స్పష్టం చేశారు. కాగా..ఇండియా కూటమి ప్రచార సభలలో పాకిస్తాన్ జెండాలను బిజెపి ప్రదర్శిస్తూ ఉద్యోగాలు వంటి ప్రజలు ఎందుర్కొంటున్న అసలు సమస్యల నుంచి పక్కదారి పట్టిస్తోందని ఉద్ధవ్ థాక్రే విమర్శించారు. శరద్ పవార్ మాట్లాడుతూ ఇండియా కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలోని అన్ని మత ప్రదేశాలను పరిరక్షించే బాధ్యతను తీసుకుంటుందని చెప్పారు.

# కాళేశ్వరంపై కీలక భేటీ...

హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టుపై నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఇచ్చిన మధ్యంతర నివేదికలో ఏమేం సిఫారసులున్నాయి.. ప్రభుత్వం తదుపరి చేపట్టాల్సిన చర్యలపై ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ఆరా తీశారు. శనివారం సాయంత్రం సచివాలయంలో నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో ఆయన చర్చలు జరిపారు. మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి సీఎం వెంట ఉన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అత్యంత కీలకమైన మేడిగడ్డ, సుందిళ్ల బ్యారేజీలు కుంగిపోవటంతో, తాత్కాలికంగా చేపట్టాల్సిన మరమ్మతులు, పునరుద్ధరణ చర్యలపై ఇటీవల ఎన్డీఎస్ఏ రాష్ట్ర ప్రభుత్వానికి మధ్యంతర నివేదిక ఇచ్చింది. ఈ నివేదికలో ఉన్న ముఖ్యమైన అంశాలు, సిఫారసులన్నింటినీ ఉత్తమ్ కుమార్ రెడ్డి సీఎంతో పాటు మంత్రులకు వివరించారు. 2019లోనే బ్యారేజీలకు ప్రమాదం ఉన్నట్లు తేలిందని, రిపేర్లు, పునరుద్ధరణ చర్యలు చేపట్టినా ప్రాజెక్టుకు ముప్పు ఉండదని తోసిపుచ్చలేమని ఎన్డీఎస్ఏ అందులో స్పష్టం చేసింది. మరో నెల రోజుల్లో వర్షాకాలం ప్రారంభమవుతున్నందున ఈలోగా తీసుకోవాల్సిన చర్యలపైనా మంత్రివర్గ సమావేశంలో చర్చించాల్సి ఉంటుందని సీఎం అన్నారు. రిపేర్లు చేయాలా.. ప్రత్యామ్నాయాలు ఏమైనా ఉన్నాయా.. మరింత నష్టం జరగకుండా ఏమేం చర్యలు చేపట్టాలనేది ఇరిగేషన్ విభాగం అధికారులతో కలిసి నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుందని అన్నారు. శనివారం నాటి కేబినేట్ భేటీ జరుగకపోవటంతో ఈ కీలకమైన అంశాలపై చర్చించలేకపోయామని చెప్పారు. త్వరలోనే మేడిగడ్డ, సుందిళ్ల, అక్కడి పంప్ హౌస్లను క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించాల్సి ఉంటుందని ముఖ్యమంత్రి అన్నారు.

# ప్రజ్వల్ కేసులో మౌనం వీడిన దేవెగౌడ



తన మనవడు, హసన ఎంపి ప్రజ్వల్ రేవణ్ణపై వచ్చిన లైంగిక దాడి ఆరోపణలపై మాజీ ప్రధాని, జెడిఎస్ అధ్యక్షుడు హెచ్‌డి దేవెగౌడ శనివారం మొదటిసారి స్పందించారు. ఈ కుంభకోణంతో సంబంధం ఉన్న అందరిపైన చర్యలు తీసుకోవాలని ఆయన చెప్పారు. ఈ కేసులో ఉన్నవారందిరపైన చర్యలు తీసుకోవాలని తన 91వ జన్మదినం సందర్భంగా ఒక ఆంగ్ల వెబ్‌సైట్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన కోరారు. వారి పేర్లను తాను ప్రస్తావించబోనని ఆయన అన్నారు. ప్రస్తుతం జర్మనీలో ఉన్నట్లు అనుమానిస్తున్న ప్రజ్వల్‌కు సంబంధించి వెల్లువెత్తుతున్న ఆరోపణలపై దేవెగౌడ స్పందించడం ఇదే మొదటిసారి. తన మనవడు ప్రజ్వల్ రేవణ్ణపైన కూడా చర్యలు ఉంటాయని దేవెగౌడ స్పష్టం చేశారు. అయితే ప్రజ్వల్ తండ్రి, తన పెద్ద కుమారుడైన రేవణ్ణకు సంబంధించి ఆయన పైన పెట్టిన కేసులు ఏమిటో అందరికీ తెలుసునని అన్నారు. రేవణ్ణకు బెయిల్ వచ్చిందని, మరో ఉత్తర్వు పెండింగ్‌లో ఉందని ఆయన తెలిపారు.

Printed, Published and owned by **VISHWANATH V**, Printed at S A Printers D No 3 92 Shed No 2, Sy No 45 and 49, Sadashiv Nagar Narapally Village, Ghatkesar Mandal, Medchal - Malkajgiri District, Telangana - 501301.
and Published from D.No. 5-87, Near Gandhi Statue, Aliyabad, Shamirpet (M) - 500 078, Medchal-Malkajgiri District, Telangana State.
Editor : **VISHWANATH V**, **RNI Regd. No. TELTEL/2023/86207**, Phone No. 8977598262, Email Id : reportervishwanath@gmail.com